ఇదేవిధంగా ఒక అధికారి తన కింది ఉద్యోగుల పనితనాన్ని బట్టి కోటిలు ఇవ్వగలడు. కానీ వారి పనితనాన్ని సంఖ్యారూపంలో చెప్పలేడు. నిజాయితీ, అందం, నడవడి, అభిరుచి, సంగీత ప్రావీణ్యత మొదలైన గుణాత్మక లక్షణాలను కూడా పరిమాణాత్మకంగా కొలవలేం. కానీ ఈ లక్షణాలు ఉన్న అంశాలను వాటి ప్రాముఖ్యతను బట్టి వరుసక్రమంలో అమర్చవచ్చు.

ఈ పరిస్థితులలో కార్ల్‌పియర్సన్ సహసంబంధ గుణకాన్ని గణించలేం. ఇటువంటి సందర్భాలకు స్పియర్మన్ అనే బ్రిటిష్ మనస్తత్వ శాస్త్రవేత్త 1904లో ఒక సూత్రాన్ని రూపొందించాడు. ఇందులో చలరాశుల విలువలకు గాక, వాటి కోటిలకు సహసంబంధ గుణకాన్ని గణిస్తారు.

$$\rho = 1-\frac{6\sum d^2}{n\left(n^2-1\right)} = d = R_x - R_y$$

సహబద్ధకోటిలు (Tied Ranks) లేదా పునరావృత్త కోటిలు (Repeated Ranks): గుణ సాంఖ్యక వర్గీకరణలో ఒక గుణానికి చెందిన ఇద్దరు లేదా అంతకంటె ఎక్కువ మంది ఒకే ప్రతిభ కలిగి ఉండవచ్చు. అంటే ఒకే రకమైన పనితనాన్ని ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది చూపవచ్చు. అప్పుడు వ్యక్తుల ప్రతిభ (కోటి) లో సహబద్ధత (పునరావృత్తి) ఏర్పడుతుంది. ఇదే పరిస్థితి పరిమాణాత్మక దత్తాంశంలో కూడా ఏర్పడవచ్చు. అంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ అంశాలు ఒకే విలువను కలిగి ఉన్న సందర్భాలలో సహబద్ధ కోటిల సమస్య వస్తుంది. ఈ సహబద్ధత లేదా పునరావృత్తి పరిశీలనలో ఉన్న రెండు గుణాలలోనూ ఉండవచ్చు.

రెండు గుణాలలో లేదా చలరాశులలో కోటిల పునరావృత్తి ఒకే సంఖ్యలో ఉండకపోవచ్చు. అప్పుడు స్పియర్మన్ కోటి సహసంబంధ గుణక సూత్రం నిష్ప్రయోజనమవుతుంది. ఎందుకంటే రెండు గుణాల (చలరాశుల) కోటీలు 1 నుండి n వరకు ఉండవు. తత్ఫలితంగా వాటి అంకమధ్యమాలు సమానంగా ఉండవు. అదేవిధంగా విస్తృతులు సమానంగా ఉండవు. స్పియర్మన్ సహసంబంధ గుణకాన్ని వ్యుత్పన్నం చేయడంలో $\overline{X} = \overline{Y}$ అనీ $\sigma_{X^2} = \sigma_{Y^2}$

అనీ ఉపకల్పనలు చేశాం. అందుకు $1 - \dfrac{6\sum_i d_i^2}{n(n^2-1)}$ సూత్రాన్ని యథాతథంగా వాడకూడదు. దీనిని కొంత సర్దుబాటుతో ఉపయోగించాలి.

ఈ సర్దుబాటు కిందివిధంగా చేస్తాం. ఒకే ప్రతిభ ఉన్న అంశాలకు వరుసగా పక్క పక్కనున్న కోటీలను ఇచ్చి, ఆ కోటిల సగటును వాస్తవానికి ఆయా అంశాల ఎదుట నమోదు చేస్తారు. ప్రతిభలో తరువాత అంశానికి వరుస క్రమంలోని తరువాత కోటిని కేటాయిస్తారు. ఉదాహరణకు 3వ కోటి ఉన్న అంశం రెండు సార్లు పునరావృతమై మొదట వచ్చిన అంశానికి 3వ కోటి, తరువాత అంశానికి 4వ కోటి కేటాయిస్తారు. రెండు కోటిల సగటు $\dfrac{3+4}{3} = 3.5$ ను రెండు అంశాలకు ఉమ్మడి కోటి (Common rank) గా నమోదు చేస్తారు. 7వ కోటి మూడుసార్లు పునరావృతమై ఉంటే వరుసగా 7,8,9 కోటిల సగటు $\left(\dfrac{7+8+9}{3} = 8\right)$ ను మూడు అంశాలను ఇస్తారు. తరువాత అంశానికి 10వ కోటిని కేటాయిస్తారు. దీనివల్ల అంశాల సంఖ్యకు వ్యత్యాసముండదు. కాబట్టి స్పియర్మన్ సూత్రాన్ని ఉపయోగించి కోటిసహసంబంధ గుణకాన్ని కనుక్కొంటారు.

పునరావృత్తుల సంఖ్య తక్కువగా ఉంటే పైన తెలిపినట్లు ఉమ్మడి కోటీలను కేటాయించి మామూలు పద్ధతిలోనే కోటి సహసంబంధ గుణకాన్ని గుణించవచ్చు. కానీ సహబద్ధ (పునరావృత్త) కోటిల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు స్పియర్మన్ సూత్రంలోని $\sum_i d_i^2$ కు $\dfrac{k(k^2-1)}{12}$ విలువనుకలపాలి. ఇక్కడ, k ఒక అంశం ఎన్నిసార్లు పునరావృత్తమైందో ఆ సంఖ్య ప్రతి సహబద్ధ అంశానికి ఈ సవరణాంకాన్ని జోడించాలి.

అప్పుడు $\rho = 1 - \dfrac{6\left[\sum_i d_i^2 + \dfrac{k(k^2-1)}{12}\right]}{n(n^2-1)}$ అవుతుంది.

ఉదా : 10. 4 : క్రింది దత్తాంశానికి కోటి సహసంబంధ గుణకాన్ని కనుక్కోండి.

X:	58	64	65	55	44	80	65	75	40	55	64	55
Y:	52	48	45	62	45	68	62	82	44	45	74	62

సాధన : X, Y ల కోటిలను X, Y తో గుర్తిద్దాం.

X	Y	Rx	Ry	d = Rx - Ry	d^2
58	52	7	7	0	0
64	48	5 5.55	8	-2.5	6.25
65	45	4 3.5	9 10	-6.5	42.25
55	62	8 9	4 5	4	16.0
44	45	11	10 10	1	1.00
80	68	1	3	-2	4.00
65	62	3 3.5	5 5	-1.5	2.25
75	82	2	1	1	1.00
40	44	12	12	0	0
55	45	9 9	10 10	-1	1.00
64	74	6 5.5	2	3.5	12.25
55	62	10 9	6 5	4	16.00
			మొత్తం	0	102.00

ఇక్కడ n = 12

X చలరాశిలో 65 విలువ 2 సార్లు 64 విలువ 2 సార్లు 55 విలువ 3 సార్లు పునరావృతం అయ్యాయి.

$\therefore \sum_i d_i^2$ కు $\dfrac{k(k^2-1)}{12}$ ను 3 సార్లు జోడించాలి.

అంటే $k_1 = 2, k_2 = 2, k_3 = 3$, X చలరాశికి సవరణాంకం $= \dfrac{2(2^2-1)}{12} + \dfrac{2(2^2-1)}{12} + \dfrac{3(3^2-1)}{12}$

$$= \frac{6}{12} + \frac{6}{12} + \frac{24}{12} = 3.$$

ఇదేవిధంగా Y చలరాశిలో 45 విలువ 3 సార్లు, 62 విలువ 3 సార్లు పునరావృతం అయ్యాయి. కాబట్టి Y చలరాశికి రెండుసార్లు సవరణాంకాన్ని జతపరచాలి.

i.e., $k_1 = 3, k_2 = 3$.

సవరణాంకం $\frac{3(3^2-1)}{12}+\frac{3(3^2-1)}{12}=2+2=4$

ఇప్పుడు కోటి సహసంబంధం గుణం

$$\rho = 1-\frac{6\left[\sum_j d_i^2+3+4\right]}{n(n^2-1)}$$

$$=\frac{6[102+3+4]}{12(12-1)}=1-\frac{6\times109}{12\times143}=1-0.3811$$

$$=0.6189\cong0.62$$

$\therefore$ చలరాశులలో సహబద్ధకోటిలు ఉన్నప్పుడు కోటి సహసంబంధ గుణకం = 0.62.

ఉదా ॥ 2. 5 : ఒక కార్యాలయంలో సహాయకుడి ఖాళీని నింపడానికి నిర్వహించిన పరీక్షకు 11 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారికి ఇంగ్లీషు, అంకగణితంలో జరిపిన పరీక్షలో లభించిన మార్కులు కింది విధంగా ఉన్నాయి. ఈ వివరాలకు కోటి సహసంబంధ గుణకాన్ని కనుక్కోండి.

అభ్యర్థి సంఖ్య	1	2	3	4	5	6	7	8	9	10	11
ఇంగ్లీషు		25	36	20	36	48	52	25	65	35	45
60											
అంకగణితం	35	42	30	42	56	68	45	50	42	55	68

సాధన : ఇంగ్లీషు, అంకగణితం మార్కుల కోటిలను వరుసగా తో సూచిద్దాం.

. సాంఖ్య			1	2	3	4	5	6	7	8	9	10
11												
X		9.5	6.5	.	6.5			9.5				
మొత్తము		9	6	11	7	4	3	10	1	8	5	2
		8		8		1.5			8		1.5	1
Y	10	7	11	8	3	2	6	5	9	4		
d=	-0.5	-1.5	0	-1.5	1	1.5	3.5	-4	0	1	0.5	0
X-Y												
d^2	0.25	2.25	0	2.25	1	2.25	12.25	16	0	1	0.25	37.5

ఇక్కడ n = 1

కోటి సహసంబంధ గుణకం $\rho = 1 - \frac{6\sum d_i^2}{n(n^2-1)} = 1 - \frac{6 \times 37.5}{11 \times 20} = 1 - \frac{225}{1320} = 0.8295$

2.5 సూక్ష్మ, పాక్షిక సహసంబంధ గుణకములు :

త్రిచలరాశి ప్రతిగమన నమూనాలోని మూడు చలరాశుల మధ్య మూడు సూక్ష్మసహసంబంధ గుణకాలను కనుగొనగలము. అవి : R^2 అనగా Y, X_2 ల మధ్య సహసంబంధ గుణకం. r_{13} అనగా Y, X_3 ల మధ్య సహసంబంధ గుణకం. r_{23} అనగా X_2, X_3 ల మధ్య సహసంబంధ గుణకం. వీటిని స్థూల లేదా శూన్య ఆర్డరు సహసంబంధ గుణకాలంటాము. ఈ గుణకాలకు ఒక పరిమితి ఉంది. X_3 రాశి X_2, Y రాశుల రెండింటితోను సంబంధం కలిగి ఉందనుకుందాము. ఇప్పుడు r_{12} విలువ Y, X_2 ల మధ్యగల సహసంబంధాల యొక్క దృఢత్వాన్ని తెలుపదు. అందుచేత Y, X_2 లపై X_3 ప్రభావం లేకుండా ఉండే సహసంబంధ గుణకాన్ని కనుగొనాలి. పాక్షిక సహసంబంధ గుణకం దానికి ఉపయోగపడుతుంది. భావనాపరంగా ఇది పాక్షిక ప్రతిగమన గుణకం మాదిరిగానే ఉంటుంది. వీటిని క్రిందివిధంగా నిర్వచిస్తాము.

$r_{12.3} = X_3$ ని స్థిరంగా ఉంచినప్పుడు Y, X_2 ల మధ్య పాక్షిక సహసంబంధ గుణకం.

$r_{13.2} = X_2$ ని స్థిరంగా ఉంచినప్పుడు Y, X_3 ల మధ్య పాక్షిక సహసంబంధ గుణకం.

$Y_{23.1} = Y$ ని స్థిరంగా ఉంచినప్పుడు X_2, X_3 ల మధ్య పాక్షిక సహసంబంధ గుణకం.

వీటిని సూక్ష్మ లేదా శూన్య ఆర్డరు సహసంబంధ గుణకాల నుండి పొందగలము.

$$r_{12.3} = \frac{r_{12} - r_{13}r_{23}}{\sqrt{(1-r_{13}^2)(1-r_{23}^2)}}$$

$$r_{13.2} = \frac{r_{13} - r_{12}r_{23}}{\sqrt{(1-r_{12}^2)(1-r_{23}^2)}}, \quad r_{23.1} = \frac{r_{23} - r_{12}r_{13}}{\sqrt{(1-r_{12}^2)(1-r_{13}^2)}}$$

పై పాక్షిక సహసంబంధ గుణకాలను మొదటి ఆర్డరు గుణకాలంటాము. అనగా రెండవ పాదుకలో ఒక సంఖ్య మాత్రమే ఉంది. ఎందుకంటే ఒక చలరాశి ప్రభావాన్ని మాత్రమే తొలగించి సహసంబంధ గుణకాన్ని కనుగొంటాము. ఇదేవిధంగా రెండవ ఆర్డరు పాక్షిక సహసంబంధ గుణకాలను నిర్వచించగలము. $r_{12.34}$ ని Y, X_2 లపై X_3, X_4 ల ప్రభావాన్ని తొలగించిన తర్వాత కనుగొన్న సహసంబంధ గుణకంగా తెలుసుకోవాలి. పాక్షిక సహసంబంధ గుణకాన్ని పరిశీలించి కొన్ని ముఖ్య విషయాలను తెలుసుకోగలము.

1. r_{12} శూన్యమైనా $r_{12.3}$ శూన్యం కానవసరం లేదు.

2. $r_{12.3}^2$ విలువ r_{12}^2 విలువ వలెనే (0,1) అంతరంలో ఉంటుంది. దీనినిబట్టి సూక్ష్మసహసంబంధ గుణకాల

మధ్య క్రింది సంబంధాన్ని పొందుతాము.

$$0 \le r_{23}^2 \le 1$$

$$0 \le r_{12}^2 + r_{13}^2 \;\; r_{23}^2 - 2r_{12} \;\; r_{13} \;\; r_{23} \le \left(1 - r_{13}^2\right)\left(1 - r_{23}^2\right)$$

$$0 \le r_{12}^2 + \; r_{13}^2 \;\; r_{23}^2 - 2r_{12} \;\; r_{13} \;\; r_{23} \le 1$$

ఈ సంబంధం వల్ల r_{12}, r_{13}, r_{23} విలువలు సాధ్యమోకాదో చెప్పగలం.

ఉదాహరణకు $r_{12} = 0.8;\; r_{23} = 0.9;\; r_{13} = -0.2$ సాధ్యమా?

$$r_{12}^2 + r_{13}^2 + r_{23}^2 - 2r_{12} \;\; r_{13} \;\; r_{23} = 0.64 + 0.81 + 0.04 - 2 \times 0.8 \times 0.9 \times (-0.2)$$

$$= 1.49 + 0.288 = 1.778 > 1$$

పైన ఇవ్వబడిన విలువలు సాధ్యం కాదు. అలాగే ఇంకొక ఉదాహరణ చెప్పాలంటే

$$r_{12} = 0.01; r_{13} = 0.66; r_{23} = -0.7$$

$$r_{12}^2 + r_{13}^2 + r_{23}^2 - 2r_{12}r_{13}r_{23}$$

$$= 0.0001 + 0.4356 + 0.49 - 2 \times 0.01 \times 0.66(-0.7)$$

$$= 0.93494 < 1$$

కావున ఈ విలువలు సాధ్యము.

2.6 సారాంశము :

ఈ పాఠంలో సహసంబంధము లేదా ద్విచలరాశుల మధ్య గల సంబంధముల గురించి తెలుసుకొన్నాము. ఇచ్చిన రెండు చలరాశుల మధ్య గల సంబంధము ఎంతవరకు ఉన్నది తెలియచేసే సహసంబంధగుణకము గణన చేయు విధానము తెలుసుకొన్నారు. కార్ల్ పియర్సన్ సహసంబంధ గుణకము వాటి అవధులు, దిశలను కూడా నిర్ణయించు విలువలను గురించి తెలుసుకొన్నారు. స్పియర్‌మెన్ కోటి సహసంబంధ గుణకము రెండు రాశుల కోటీల మధ్య గల సంబంధాన్ని తెలియజేయును. అంతేకాకుండా ఈ పాఠ్యాంశములో రెండు అంతకంటే ఎక్కువగల చలరాశుల మధ్య గల సంబంధాలను తెలుసుకొనటానికి బహుసహసంబంధ గుణకము, సూక్ష్మ సహసంబంధ గుణకము మరియు పాక్షిక సహసంబంధగుణకములను గణించుట కూడా తెలుసుకొన్నాము.

2.7 గుర్తుంచుకోవలసిన విషయాలు :

కార్లపియర్సన్ సహసంబంధ గుణకము ఎప్పుడు -1 నుండి 1 మధ్యలోనే ఉండవలెను. r_{xy} విలువ +1.00కు లేదా -1.00కు ఎంత సమానమైతే అంత ఎక్కువ సహసంబంధత ఉందని అర్థం.

స్పియర్‌మెన్ కోటి సహసంబంధ గుణకము ρ విలువ 1.00కి ఎంత దగ్గరగా వుంటే x, yల మధ్య అంత

ఎక్కువ సహసంబంధం ఉందని అర్థం. ρ విలువ '0'కు ఎంత సమీపంగా ఉంటే x, yల మధ్య అంత తక్కువ సహసంబంధం ఉందని భావిస్తాం.

2.8 స్వయం సమాధాన ప్రశ్నలు

1. 15 మంది విద్యార్థుల ఎత్తు బరువుల వివరాలు కింద యిచ్చాం. ఈ వివరాల ఆధారంగా ఎత్తు బరువుల మధ్య సహసంబంధతా పరిమాణాన్ని గణించండి.

ఎత్తు (సెం.మీ.)	155	159	162	169	142	160	148	167	153	163	150	166	154	145	151
బరువు (కిలోలు)	59	60	67	73	51	68	59	78	60	64	52	69	60	56	64

2. సహసంబంధ గుణకము ఈ క్రింది దత్తాంశానికి గణన చేయండి

ఆకు బరువు (గ్రాములలో)	4.1	4.9	3.7	3	4.5	4.2	4.3	4.8	3.9	3.7	4.1	5	4.8	4.9	5.1
ఆకు వైశాల్యం(చ.మి.మి)	50.9	49.1	47.2	46.1	51.2	51.2	51.9	52	46.2	45.6	50	55.2	49.8	49.9	51.2

3. క్రింది దత్తాంశానికి కోటి సహసంబంధ గుణకాన్ని కనుక్కోండి.

x :	73	91	50	62	77	82	99	100	38	44	76	92	68	56	49	37	57	58
	83	79	66	40	33	75	41	96										
y :	61	83	71	78	90	100	66	81	57	60	70	92	77	62	58	63	47	64
	79	88	65	50	48	87	51	89										

4. కోటి సహసంబంధ గుణకము ఈ క్రింది దత్తాంశానికి గణన చేయండి.

A :	61	50	32	77	92	61	33	81	50	95	80	100	56	44	49	82	50	79
	53	80	88	50	96	80	47											
B :	39	72	61	81	83	63	42	38	77	61	54	63	55	72	40	38	70	60
	56	84	100	95	63	57	60											

2.9 సంప్రదించుకోవలసిన పుస్తకాలు :

1. Fundamentals of Mathematical Statistics; S.C. Gupta & V.K. Kapoor, Publisher : S. Chand & Co.

2. Basic Statistics by B.L. Agarwal, Third Edition, New Age International (p) Limited.

పాఠం : 3

ప్రతిగమనం
(Regression)

విషయక్రమం :

ఈ పాఠ్యాంశంలో మనం
- కనిష్ట వర్గాల పద్ధతి ద్వారా సమీకరణాలను సాధించుట
- ప్రతిగమనము, సాంఖ్యాక శాస్త్రంలో దాని ప్రాధాన్యత
- ప్రతిగమనము, సహసంబంధముల మధ్య గల సంబంధము
- బహుళ ప్రతిగమనము
- బహుళ నిర్ధారక గుణకము
- సూక్ష్మ, పాక్షిక సహసంబంధ గుణకములు, బహుళ నిర్ధారక గుణకముల మధ్య గల సంబంధము
- పాక్షిక ప్రతిగమనము
- వివిధ పద్ధతుల ద్వారా పై వాటిని గణించుట గురించి తెలుసుకొనగలము.

3.1 ఉపోద్ఘాతం :

పరిశీలనలోని ఏవైనా రెండు చలరాశుల మధ్య ఉన్న సాధారణ సంబంధాన్ని సహసంబంధం అంటారు. అంటే ఒక చలరాశిలో ని మార్పు వేరొక చలరాశిలోని మార్పుపై ఆధారపడి ఉంటూ ఆ రెండు చలరాశుల మధ్య సహసంబంధత ఉందంటారు. ఉదాహరణకు ఎత్తు, బరువు రెండూ పరస్పర ఆధార చలరాశులు. ఎత్తు అధికం అయితే బరువు కూడా అధికం అవుతుంది. వర్షపాతము, పంట దిగుబడి రెంగూ పరస్పరాధార చలరాశులు. ఇదేవిధంగా ఆదాయం, ఖర్చు (వ్యయం) సరఫరా, గిరాకీ, కార్మికుని శ్రమ, ఉత్పాదకం మొదలైనవి పరస్పర ఆధార చలరాశులు. ఈ పరస్పర ఆధార చలరాశులు కలిసి కొంత అనుపాతంలో మార్పు చెందితే వాటి మధ్య ఉన్న సహసం బంధాన్ని సరళరేఖీయ సంబంధం (linear correlation) అని అంటారు.

3.2 కనిష్ట వర్గాల పద్ధతి :

ఒక విషయానికి సంబందించి రెండు లక్షణాల దృష్ట్యా (xi, yi), i = 1,2, ... n అనే 'n' విలువల జంటల దత్తాంశాన్ని తీసుకుందాము. ఇక్కడ x ను స్వతంత్ర చలరాశి (Independent Variable) గానూ, y ను ఆధార చలరాశి (Dependent Variable) గానూ అనుకుందాము. అప్పుడు X, Y ల మధ్య సంబంధీతా ప్రమేయాన్ని (Functional Relationship) ఒక ప్రమేయం రూపం లో కనుక్కోవడంవక్ర సంధానంలో సమస్య. సిద్ధాంత రీత్యా X, Y ల మధ్య సహ సంబంధం (Correlation) ప్రతిగమనం (Regression) లను గురించి చదివేటప్పుడు వక్రసంధాన పద్ధతుల ఆవశ్యకత ఎంతైనా ఉంది. అంతే కాక కొన్ని స్వతంత్ర చలరాశి విలువలకు సరిపడు ఆధార చలరాశి విలువలనను అంచనా వేయడానికి కూడా పద్ధతి ఉపయోగపడుతుంది.

x,y లకు సంబంధించి (xi, yi), i = 1,2, ... n అనే n జంట విలువలున్నాయనుకొందాం. x,y ల మధ్య ప్రమేయ సంబంధం p ఘాతం గల బహుపది (polynomial) అనుకుందాం.

అంటే $$y = f(x) = a_0 + a_1x + a_2x^2 + ... + a_px^p \quad ...(11.1)$$

ఘాతము స్థాయి నిర్ధారించిన తరువాత ఇచ్చిన n జంట విలువలకు $a_0, a_1, a_2, a_2, ...a_p$ అను తెలియని స్థిర సంఖ్యలను నిర్ధారించడం ద్వారా దత్తాంశానికి ' వీలైనంత చక్కని సంధానం ' (best possible fit) చేయడం ముఖ్య సమస్య అవుతుంది.

అన్ని పద్ధతులలోను మిక్కిలి ప్రాముఖ్యం సంతరించుకొని, తరచు వాడుకలో ఉన్న సాంఖ్యాత్మక పద్ధతే కనిష్ఠ వర్గాల పద్ధతి (Method of least squares).

దత్తాంశంలో ఇచ్చిన x విలువలను ప్రతిక్షేపిస్తే వచ్చే f(x) విలువలను y ఆశంశిత (expected value) లు అంటారు. అప్పుడు $\left[y - f(x)\right]$ ను అవశిష్ఠం(residue) అంటారు. ఈ అవశిష్ఠాలను వర్గాల అంచనా మొత్తం (E తో సంకేతిస్తే)

$$E = \sum_{i=1}^{n}\left[y_i - f(x_i) \right]^2$$

$$= \sum_{i=1}^{n}\left[y_i - \left(a_0 + a_1 x + a_2 x^2 + ... + a_p x^p\right)\right]^2 \qquad ...(11.2)$$

అవుతుంది.

E విలువ 'సున్న' అయితే ప్రతి అవశిష్ఠం విలువ సున్నకు సమానమౌతుంది. అప్పుడు ఈ దత్తాంశం ఖచ్చితంగా ఈ సమీకరణానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ సందర్భంతో తప్ప ఇతరత్రా E విలువ ధనాత్మకం అవుతుంది.(11.2) నుంచి విలువలు దూరమైన కొద్ది E విలువ ఎక్కువవుతోంది.ఈ దృష్ట్యా E విలువ కనిష్ఠమైనప్పుడు దత్తాంశానికి ఈ (11.1) ప్రమేయ సంబంధం ఉత్తమైన లేదా చక్కని సంధానం (best fit) అవుతుంది. దత్తాంశ విలువల అవశిష్ట వర్గాల మొత్తం కనిష్ఠ వర్గాల పద్ధతి (Method of least squares) అంటారు.

(11.2)లోని $a_0, a_1, a_2, ...a_p$ లకు ఏ విలువలు ఇస్తే E కనిష్ఠ మౌతుందో ఆ విలువలు $a_0, a_1, a_2, ...a_p$ అంచనా లువలు అవుతాయి. వాటిని వరసగా $\hat{a}_0, \hat{a}_1, \hat{a}_2, ...\hat{a}_p$ లతో సంకేతిద్దాం.వీటిని సాధించటానికి E ని $a_0, a_1, a_2, ...a_p$ అనే(p+1) చలరాశుల ప్రమేయంగా పరిగణించి వీటి దృష్ట్యా పాక్షికవ్యుత్పన్న గుణకాల (Partial differentiational coefficients) ను కనుగొని సున్నకు సమానం చేసి సూక్ష్మీకరిస్తే (p+1) సమీకరణాలు వస్తాయి. అవి

$$\frac{\partial E}{\partial a_j} aj = \hat{a}_{-j} = o; j = 0,1,2,...., p.$$

ఈ (p+1) సమీకరణాలను (x_i, y_i)లో సాధిస్తే $a_0, a_1, a_2, ...a_p$ల అంచనాలను, అంటే $\hat{a}_0, \hat{a}_1, \hat{a}_2, ...\hat{a}_p$ లను రాబట్టవచ్చు. అప్పుడు x,y లకు సంబంధించిన n జంట విలువల దత్తాంశానికి కనిష్ట వర్గాల పద్ధతినుపయోగించి సంధానించిన వక్రరేఖ.

$$y = f(x) = \hat{a}_0 + \hat{a}_1 x + \hat{a}_2 x^2 + \hat{a}_3 x^3 + ... + \hat{a}_p x^p \quad ... (11.3)$$ అవుతుంది.

ఇచ్చిన దత్తాంశంలోని $x_{1,} x_{2,.....} x_n$ విలువలనుపై సమీకరణములో ప్రతిక్షేపించి సూక్ష్మీకరిస్తే అంచనా విలువలు (estimated values) $y_0, y_1, y_{2,.....} y_n$ లు వస్తాయి.

ఉదాహరణ 11.1 : కింది దత్తాంశానికి సరళరేఖను సంధానించండి.

x	1	3	4	6	8	9	11	14
y	1	2	4	4	5	7	8	9

సాధన : దత్తాంశానికి సంధానించిన సరళరేఖ y=ax+b అనుకుందాం. కనిష్ఠ వర్గాల సూత్రం ఉపయోగించి దత్తాంశానికి కింద సామాన్య సమీకరణాలను సాధిస్తే a,b ల అంచనాలు వస్తాయి. అవి :

$$\sum_{i=1}^{n} y_i = a\sum_{i=1}^{n} x_i + nb$$

$$\sum_{i=1}^{n} x_i y_i = a\sum_{i=1}^{n} x_i^{\ 2} + b\sum_{i=1}^{n} x_i ; n = 8$$

ఇప్పుడు $\sum_{i=1}^{n} x_i, \sum_{i=1}^{n} y_i, ...$ వగైరాల గణనకు కింది పట్టిక ఉపయోగిస్తే సులువుగా ఉంటుంది.

	xi	**yi**	**xi2**	**xiyi**
	1	1	1	1
	3	2	9	6
	4	4	16	16
	6	4	36	24
	6	4	36	24
	8	5	64	40
	9	7	81	63
	11	8	121	88
	14	9	196	126
మొత్తం	56	40	524	364

పై సామాన్య సమీకరణాలలో గణించిన విలువలనను ప్రతిక్షేపిస్తే

$$40 = 56a + 8b$$

$$364 = 524\,a + 56\,b.$$

వీటిని సాధిస్తే a=0.6364 b= 0.5452 అని వస్తాయి. కనిష్ఠ వర్గాల పద్ధతినుపయోగించి ఇచ్చిన దత్తాంశానికి సంధానించిన సరళరేఖ.y=.6364x + 0.5452 అవుతుంది.

3.3 ప్రతిగమనం :

ఉదా॥ 11.2 : క్రింది దత్తాంశం 12 మంది వయస్సు వారి రక్తపోటు తెలుపుతుంది. దీని నుంచి ని మీద y ప్రతిగమన రేఖ ని మీద y ప్రతిగమన రేఖను కనుక్కోండి. వయస్సు 65 సంవత్సరాలు అయినప్పుడు రక్తపోటును అంచనా వేయండి.

వయస్సు x సంవత్సరాలలో	56	42	72	36	63	47	55	49	38	42	62	60
రక్తపోటు (y)	147	125	165	118	149	128	150	145	115	132	152	160

సాధన : మొదటి చలరాశుల అంకమధ్యమాలు, క్రమవిచలనాలు చలరాశుల మధ్య సహసంబంధ గుణకం గణిస్తాం.

x	y	x2	y2	xy
56	147	3,136	21,609	8,232
42	125	1,764	15,625	5,250
72	165	5,184	27,225	11880
36	118	1,296	13,924	4,248
63	149	3,969	22,201	9,387
47	128	2,209	16,384	6,016
55	150	3,025	22,500	8,250
49	145	2,401	21,025	7,105
38	115	1,444	13,225	4,370
42	132	1,764	17,424	5,544
62	152	3,844	23,104	9,424
60	160	3,600	22,500	9,000
622	1,676	33,636	2,36,746	88,706

అంకమధ్యమలు :

$$\bar{x} = \frac{1}{n}\sum_{i=1}^{n} x_i = \frac{622}{12} = 51.8333$$

$$\bar{y} = \frac{1}{n}\sum_{i=1}^{n} y_i = \frac{1622}{12} = 139.6667$$

క్రమవిచలనాలు :

$$\sigma_x = \sqrt{\frac{1}{n}\sum x_i^{\,2} - \bar{x}^2} = \sqrt{\frac{33636}{12} - \frac{(622)^2}{(12)^2}} = \sqrt{19728833-19506775} = 10.7845$$

$$\sigma_y = \sqrt{\frac{1}{n}\sum y_i^{\,2} - \bar{y}^2} = \sqrt{\frac{236746}{12} - \frac{(1676)^2}{(12)^2}} = \sqrt{19728.833-19506.775} = 14.9016$$

x, y ల మధ్య సహసంబంధ గుణకం

$$\frac{\frac{88,706}{12} - 51.8333*139.6667}{10.7845*14.9016} = \frac{152.7807}{160.7063} = 0.9507$$

ప్రతిగమన రేఖలు : x మీద y ప్రతిగమన రేఖ

$$y - \bar{y} = r\frac{\sigma_x}{\sigma_y}(x - \bar{x})$$

$$\text{i.e}(y - 139.6667) = 0.9507\left(\frac{14.9016}{10.7845}\right)(x - 51.8333)$$

$$\Rightarrow (y - 139.6667) = 1.3136 * 68.0903$$

$$\Rightarrow y = 1.3136 * 71.5764$$

Y మీద x ప్రతిగమన రేఖ

$$X - \bar{X} = r\frac{\sigma_x}{\sigma_y}(Y - \bar{Y})$$

$$\text{i.e}(X - 51.8333) = 0.9507\left(\frac{10.7845}{14.9016}\right)(Y - 51.8333) = 0.68804 - 96.0907$$

వయస్సు (x) **65** సంవత్సరాలు అయినప్పుడు రక్తపోటు (y) అంచనా వేయటానికి, x=65 ప్రతిమన రేఖలో x=**65** రాసి సూక్ష్మీకరించాలి.

$\therefore$ రక్తపోటు అంచనా

$$\hat{y} = 1.3136x71.5764$$
$$= 156.9604 \cong 157$$

ఉదాహరణ 11.3: గుంటూరు, గూడూరు వినియోగ వస్తువుల ధరలకు సంబంధించిన వివరాలు కింది విధంగా ఉన్నాయి. గూడూరు ధర 195 రూ అయినప్పుడు గుంటూరు అత్యధిక సంభవనీయ ధరను కనుక్కోండి?

	గూడూరు	**గుంటూరు**
సగటు ధర	165	158
క్రమవిచలనం	22.5	13.5

రెండు పట్టణాలలోను వినియోగ వస్తువుల ధరల మధ్య సహసంబంధ గుణకం 0.81. గుంటూరులో అత్యధిక సంభవనీయ ధర అంచనా వేయడానికి చిత్తూరుకు సంచింధించిన ప్రతిగమన రేఖ కావాలి. ధరలు గూడూరులో x, గుంటూరులో y అనుకుంటే y ప్రతిగమన రేఖ

$$y - \overline{y} = r\frac{\sigma_y}{\sigma_x}(x - \overline{x})$$

$$\text{i.e } y - 158 = 0.81x\frac{13.5}{22.5}(x - 165)$$

$$= 0.486(x - 165) = 0.486x - 80.19 \Rightarrow y = 0.486x + 77.81$$

గూడూరు ధర x =195 అయితే గుంటూరులో అత్యధిక సంభవనీయ ధర

y = 0.486 x 195+77.81 = రూ 172.58

శ్రేణీద్వయానికి ప్రత్యక్ష పద్ధతిలో ప్రతిగమనం:

ఉదా॥ 3. 4 : కింది పట్టిక లో ఒక వస్తువు డిమాండును (అవసరాన్ని) జనాభా మార్పుకు సంబంధించి ఇచ్చారు. జనాభా 15 యూనిట్లయితే డిమాండు ఎన్ని యూనిట్లో అంచనా చేయండి. డిమాండు 7.5 యూనిట్లయితే జనాభా ఎంత ఉంటుందో అంచనా చేయండి.

సంవత్సరం	1961	1962	1963	1964	1965	1966	1967	1968	1969	1970
డిమాండు (యూనిట్లలో)	2	3	4	3	5	7	6	8	10	9
జనాభా (యూనిట్లలో)	1	1	2	3	3	4	3	5	6	7
సంవత్సరం	1971	1972	1973	1974	1975	1976	1977	1978	1979	1980
డిమాండు (యూనిట్లలో)	8	9	11	8	7	10	11	9	11	10
జనాభా (యూనిట్లలో)	7	8	10	8	8	9	10	9	11	12

సూత్రాలు పద్ధతి :

x = డిమాండు y = జనాభా

n = [x,y] ల విలువల జతల సంఖ్యలుగా సంకేతిస్తాం. x, y విలువలు చిన్నవిగానే ఉన్నాయి. కాబట్టి ప్రత్యక్షపద్ధతిలోనే గణనచేస్తాం. దత్తాంశం నుంచి $\sum x, \sum y, \sum xy, \sum x^2, \sum y^2$ విలువలను గణిస్తాం.

$$\overline{x} = \frac{\sum x}{n}; \quad \overline{y} = \frac{\sum y}{n} \qquad (1)$$

$$b_{yx} = \frac{n\sum xy - \left(\sum x\right)\left(\sum y\right)}{n\sum x^2 - \left(\sum (x)^2\right)} \qquad (2)$$

$$b_{xy} = \frac{n\sum xy - (\sum x)(\sum y)}{n\sum y^2 - \left(\sum (y)^2\right)} \qquad (3)$$

x మీద y ప్రగ.స.రేఖ } $y - \overline{Y} = b_{xy}[x - \overline{x}]$ (4)

y మీద x ప్రగ.స.రేఖ } $x - \overline{x} = b_{xy}[y - \overline{y}]$ (5)

$$\sigma_x = \sqrt{\frac{\sum x^2}{n} - \left[\frac{\sum x}{n}\right]^2}; \qquad \sigma_y = \sqrt{\frac{\sum y^2}{n} - \left[\frac{\sum y}{n}\right]^2} \qquad (6)$$

$$r = \sqrt{b_{YX} . b_{XY}} \qquad (7)$$

y విలువను అంచనావేయటానికి **(4)** ను x విలువలను అంచనా వేయటానికి **(5)** ను ఉపయోగించాలి.

గణన : పట్టిక

x	y	xy	x^2	y^2
2	1	2	4	1
3	1	3	9	1
4	2	8	16	4
3	3	9	9	9
5	3	15	25	9
7	4	28	49	16
6	3	18	36	9
8	5	40	64	25
10	6	60	100	36
9	7	63	81	49
8	7	56	64	49
9	8	72	81	64
11	10	110	121	100
8	8	64	64	64
7	8	56	49	64
10	9	90	100	81
11	10	110	121	100
9	9	81	81	81
11	11	121	121	121
10	12	120	100	144
151	127	1126	1295	1027
$\sum x$	$\sum y$	$\sum xy$	$\sum x^2$	$\sum y^2$

పట్టిక నుంచి $n = 20, \sum x = 151, \sum y = 127, \sum xy = 1126, \sum x^2 = 1295, \sum y^2 = 1027$

లను గ్రహించి సూత్రాలను (1) నుంచి (7) వరకు కిందివిధంగా ప్రయోగిస్తాం.

$\overline{x} = \frac{151}{20} = 7.55$ సూత్రం (1) నుంచి

$\overline{y} = \frac{127}{20} = 6.35$ సూత్రం (1) నుంచి

$$b_{yx} = \frac{20(1126) - (151)(127)}{20(1295) - (151)^2} = \frac{22520 - 19177}{25900 - 22801}$$

$\frac{3343}{3099} = 1.07887$ సూత్రం (2) నుంచి

$b_{xy} = \frac{20(1126) - (151)(127)}{20(1027) - (127)^2} = \frac{22520 - 19177}{20540 - 16129}$ సూత్రం (3) నుంచి

$$\frac{3343}{4411} = 0.7579$$

x మీద y ప్రగ.స.రేఖ } y-63.5 = 1.0787 (x-7.55) (4)

y = 1.0787x - 1.7942

y మీద x ప్రగ.స.రేఖ } x-7.55 = 0.7579 (y - 6.35) (5)

x = 0.75799y + 2.7373

డిమాండు (x) = 7.5 అయితే y = 1.0787 (7.5) - 17942, సమీకరణం (9) నుంచి అంటే y = 6.2961 యూనిట్ల జనాభా.

జనాభా (y) = 15 అయితే, x = 0.7579 (15) + 2.7373 (10) నుంచి అంటే x = 14.1058 యూనిట్ల డిమాండు.

$r = \sqrt{(1.0787).(0.7579)} = 0.9042$ సూత్రం (8) నుంచి

$$r^2 = 0.8175$$

$$\sigma_x = \sqrt{\frac{1295}{20} - \left[\frac{151}{20}\right]^2}$$

$= \sqrt{64.75 - 57.0025}$ సూత్రం (6) నుంచి

$$= \sqrt{7.7475} = 2.7834$$

$$\sigma_y = \sqrt{\frac{1027}{20} - \left[\frac{127}{20}\right]^2}$$

$$= \sqrt{51.35 - 40.3225}$$ సూత్రం (6) నుంచి

$$= \sqrt{11.0275} = 3.3208$$

అనుమితి : x మీద y ప్ర.గ.సరేఖ: y=1.0787x - 1.7942

y మీద x ప్ర.గ.సరేఖ: x = 0.7579y + 2.7373

డిమాండు 7.5 యూనిట్లయితే జనాభా అంచనా = 6.2961 యూనిట్లు

జనాభా 15 యూనిట్లయితే డిమాండు అంచనా = 14.1058 యూనిట్లు

శ్రేణీద్వయానికి సులభపద్ధతిలో ప్రతిగమనం:

ఉదా॥ 3. 5 : కింది పట్టికలోని దత్తాంశం నుంచి X విలువ 125 అయితే Y ఎంతో అంచనా వేయండి. Y విలువ 10 అయితే X ఎంతో అంచనా వేయండి. ప్రతిగమన రేఖల మధ్య కోణాన్ని గణించండి.

X విలువ :	0-5	5-10	10-20	20-35	35-40	40-45	45-55	55-60
Y విలువ :	6.25	6.25	6.26	6.31	6.33	6.42	6.43	6.42
X విలువ :	60-70	70-85	85-100	100-105	105-110			
Y విలువ :	6.46	6.49	6.48	6.47	6.48			

ఉద్దేశం : రెండు ప్రతిగమన సరళరేఖలను కనుక్కొని వాటి నుంచి అంచనాలను కనుక్కోండి.

సూత్రాలు, పద్ధతి :

మొదట x యొక్క తరగతులను మధ్య విలువలను గణించాలి.

x = X తరగతి మధ్య విలువ

y = Y విలువ

n = [x, y] విలువల జతలసంఖ్యలుగా సంకేతిస్తాం. x^2 , y^2 , xy ల గణను సులభం చేయడానికి x ను

$U = \left[\frac{10x - 500}{25}\right]$ గాను, y ని V = [100y - 640] గాను మార్పుచేస్తాం.

ఈ సమస్యలో అంచనాలను అడిగారు కాబట్టి, ప్రతిగమన సరళరేఖలను కనుక్కోవాలి.

$$U = \frac{10x - 500}{25} \text{ కాబట్టి, } x = \frac{25U}{10} + \frac{500}{10}$$

$$\overline{x} = \frac{25}{10}\overline{U} + 50 = 2.5\frac{\sum U}{n} + 50,$$

$$\sigma x = 2.5\ \sigma_U = 25\sqrt{\frac{\sum U^2}{n} - \left[\frac{\sum U}{n}\right]^2}$$

ఇదేవిధంగా, $V = 100y - 640 \quad y = \frac{V}{100} + \frac{640}{100}$

కాబట్టి $\overline{y} = 0.01\overline{V} + 6.4 = 0.01\frac{\sum V}{n} + 6.4$ [3]

$$\sigma_y = 0.01\sigma_v = 0.01\sqrt{\frac{\sum v^2}{n} - \left[\frac{\sum V}{n}\right]^2}$$ [4]

$$\text{cov}(x, y) = \text{cov}(2.5U + 50, 0.01V + 6.41)$$

$$= 25 \times 0.01 \,\text{cov}[U.V]$$

$$= 2.5 \times 0.01\left[\sum\frac{UV}{n} - \frac{(\sum U)(\sum V)}{n^2}\right]$$ [5]

$$b_{yx} = \frac{\text{cov}(x,y)}{V(x)} = \frac{\text{cov}(x,y)}{\sigma x^2} \qquad [6]$$

$$b_{xy} = \frac{\text{cov}(x,y)}{V(y)} = \frac{\text{cov}(x,y)}{\sigma y^2} \qquad [7]$$

x మీద y ప్రగ.స.రేఖ } $y - \bar{y} = b_{yx}(x - \bar{x})$ [8]

ఈరేఖను 'y' అంచనాను గణించడానికి ఉపయోగిస్తాం.

y మీద x ప్రగ.స.రేఖ } $x - \bar{x} = b_{xy}(y - \bar{y})$ [9]

ఈరేఖను 'x' అంచనాను గణించడానికి ఉపయోగిస్తాం.

రెండు ప్ర.స.గ. రేఖల మధ్యగల కోణం } $\theta = \tan^{-1}\left[\left[\frac{I \approx r^2}{r^2}\right]\frac{\sigma_x\sigma_y}{\sigma_x^2 + \sigma_y^2}\right]$ [10]

$$r = \sqrt{b_{yx}.b_{xy}} \qquad [11]$$

గణన పట్టిక

x	y	$U = \frac{10x - 500}{25}$	$V = 100y - 640$	UV	U^2	V^2
2.5	6.25	-19	-15	285	361	225
7.5	6.25	-17	-15	255	289	225
15	6.26	-14	-14	196	196	196
27.5	6.31	-9	-9	81	81	81
37.5	6.33	-5	-7	35	25	49
42.5	6.42	-3	2	6	9	4
50	6.43	0	3	0	0	9
57.5	6.42	3	2	6	9	4
65	6.46	6	6	36	36	36
77.5	6.49	11	9	99	121	81
92.5	6.48	17	8	136	289	64
102.5	6.47	21	7	147	441	49
107.5	6.48	23	8	184	529	64
		14	**-15**	**1454**	**2386**	**1087**

పట్టిక నుంచి $n = 13, \sum U = 14; \sum V = -15, \sum UV = 1454$

$\bar{y} = 0.01\left(\frac{-15}{13}\right) + 64 = 6.3885$ విలువలను గ్రహించి సూత్రాలను (1) నుంచి (10) వరకు ఉపయోగిస్తాం.

$\bar{x} = 2.5\left(\frac{14}{13}\right) + 50 = 52.6923$ సూత్రం (1) నుంచి

సూత్రం (3) నుంచి

$\sigma_x = 2.5\sqrt{\frac{2386}{13} - (\frac{14}{13})^2} = 33.7619$ సూత్రం (2) నుంచి

$\sigma_y = 0.01\sqrt{\frac{1087}{13} - \left[\frac{-14}{13}\right]^2} = 0.82$

$\text{cov}(x, y) = 0.025\left[\frac{1454}{13} - (\frac{14}{13})(\frac{-15}{13})\right] = 2.8272$

$b_{yx} = \frac{2.8272}{(33.7619)^2} = 0.0025$ సూత్రం (6) నుంచి

$b_{xy} = \frac{2.8272}{(0.8228)^2} = 4.1761$ సూత్రం (7) నుంచి

x మీద y ప్రగ.స.రేఖ } $y-6.3885 = 0.0025(x-52.6923)$ సూత్రం (8) నుంచి [12]

$y = 0.0025x+6.2568$

y మీద x ప్రగ.స.రేఖ } $x - 52.6923 = 0.0025\,(y-6.3885)$ [13]

$x = 0.0025y + 52.6763$

$x = 125$ అయితే, $y = 0.0025\,(125) + 6.2568$ సూత్రం (12) నుంచి

$= 6.5693$

$y = 10$ అయితే, $x = 0.0025\,(10) + 52.6763)$ సూత్రం (13) నుంచి

$= 52.7013$

$$r = \sqrt{(0.0025)(4.1761)} = 0.1022$$ సూత్రం (11) నుంచి

అనుమితి : $x = 125$ అయితే $y = 6.5693$

$y = 10$ అయితే $x = 52.7013$

3.4 బహుళ ప్రతిగమనము:

ఒక ఆధారిత చలరాశి ఒకటి కంటే ఎక్కువ స్వతంత్ర చలరాశులచే ప్రభావితమైనపుడు ప్రతిగమన నమూనాను అంచనా వేయడం, దీనిని బహుళ ప్రతిగమనం (Multiple Regression) అంటాము.

ఉదాహరణకు మనం తీసుకున్న వినియోగ - ఆదాయ నమూనాలో ఆదాయం (X) మాత్రమే వినియోగాన్ని ప్రభావితం చేస్తుందనుకున్నాము. కాని సిద్ధాంతపరంగా ఆలోచిస్తే ఆస్తి, సంపద మొదలైన చలరాసులెన్నో వినియోగాన్ని ప్రభావితం చేస్తాయి. ఇంకో ఉదాహరణ తీసుకుందాం. ఒక వస్తువు డిమాండ్ ఆ వస్తువు ధరపై మాత్రమేకాక ఆ వస్తువుకు పూరక, ప్రత్యామ్నాయ వస్తువుల ధరలు, వినియోగదారుని ఆదాయం మొదలగు రాసులపై ఆధారపడుతుంది. అందువల్ల మన ప్రతిగమన నమూనాతోను రెండు కంటె ఎక్కువ చలరాశులను తీసుకునేందుకు వీలుగా పొడిగించాలి. బహుళ ప్రతిగమన నమూనాలో మూడు చలరాశుల నమూనా అనగా ఒక ఆధారిత చలరాశి రెండు స్వతంత్ర చలరాశుల గల నమూనా అతి సూక్ష్మమైనది.

రెండు చలరాశులలో కల ప్రతిగమన నమూనాను క్రింది విధంగా రాస్తాము.

$$Y_i = \beta_i + \beta_2 X_{2i} + \beta_3 X_{3i} + \mu_i$$

ఇందులో, Y ఆధారిత చలరాశి; X_2, X_3 లు స్వతంత్ర చలరాశులు; μ దోషపదము; i (1....n) పరిశీలనాంశాల సంఖ్య, పై సమీకరణంలో β_i Y అక్షం మీద అంతర ఖండనము. ఇది Y చలరాశిపై నమూనాలోకి తీసుకోబడని చలరాశుల సగటు ప్రభావాన్ని తెలుపుతుంది. β_2, β_3 అను పాక్షిక ప్రతిగమన గుణకాలంటాము.

పై సమీకరణంలోని ప్రతిగమన గుణకాలను ఏ స్వతంత్ర చలరాశికి చెందినవో సులభంగా గుర్తించడానికి ప్రతి పరామితికి పాదుకను చేరుస్తాము.

$$Y_i = \beta_{1.23} + \beta_{12.3} X_{2i} + \beta_{13.2} X_{3i} + \mu_i$$

వాడుకలోని 1 స్వతంత్ర చలరాశిని, 2 స్వతంత్ర చలరాశి X_2 ని, 3 స్వతంత్ర చలరాశి X_3 ని తెల్పుతాయి.

3.5 బహుళ నిర్ధారక గుణకం:

రెండు చలరాశుల సందర్భంలో ను ప్రతిగమన సమీకరణ సంధాన సఫలతకు (goodness of fit) మదింపుగా తీసుకున్నాము. ఇది Y రాశి విస్తృతిలో X రాశి వివరించిన భాగాన్ని తెలుపుతుంది. ఈ భావనను రెండుకంటె ఎక్కువ చలరాశులున్న సందర్భాలకు పొడిగించగలం. ప్రస్తుత సందర్భంలో X_2, X_3 లు సమిష్ఠిగా Y లోని విస్తృతిలో ఎంత భాగాన్ని వివరిస్తున్నాయో తెలుస్తుంది. దీనినే బహుళ నిర్ధారక గుణకమంటాము; దానికి $R^2{}_{1.23}$ ను సంకేతంగా వాడతాము. భావనాపరంపరగా ఇది r^2 కు సన్నిహితమైనది.

$$R^2_{1.23} = \frac{ESS}{TSS}$$

ఇందులో ESS అనగా అంచనా వర్గాల మొత్తం; TSS అనగా ఆధారిత చలరాశి వర్గాల మొత్తం

$$R_{1.23}^2 = \frac{\hat{\beta}_{12.3}\sum Y_i X_{2i} + \hat{\beta}_{13.2}\sum Y_i X_{3i}}{\sum Y_i^2}$$

$R_{1.23}^2$ విలువ విలువ వలెనే ఎల్లప్పుడు (0,1) అంతరంలో ఉంటుంది. దీని విలువ 1 అయితే సంధానపరచిన ప్రతిగమన రేఖ Y రాశిలోని విస్తృతిని నూటికి నూరుపాళ్ళు వివరించిందని అర్థం; 0 అయితే సంధానపరచిన రేఖ Y లోని విస్తృతిని ఎంతమాత్రం వివరించలేదని అర్థం. వాస్తవంలో ఈ రెండు విలువలు సంభవించవు. అందుచేత R^2 విలువ 1కి చేరువవుతున్న కొలదీ నమూనా సంధానము మెరుగుపడుతోందని అర్థం.

R^2 మరియు F ల మధ్య సంబంధం:

మూడు చలరాశుల సందర్భంలో F ను నిర్వచించాము. k చలరాశుల సందర్భంలో F ను నిర్వచించగలం.

$$F = \frac{ESS/K-1}{RSS/N-R}$$

ఇందులో R అంచనా వేయబడిన పరామితుల సంఖ్యను తెల్పుతుంది. K చలరాశులున్నప్పుడు K-1 స్వతంత్ర చలరాశులుంటాయి. వీటి K-1 వాలు గుణకాలు అంతర ఖండన కలిపితే K కు సమానము.

పై సూత్రాన్ని కొద్ది మార్పు చేసి రాస్తే క్రింది ఫలితాలను పొందుతాము.

$$F = \frac{N-K}{K-1}.\frac{ESS}{RSS} = \frac{N-K}{K-1}.\frac{ESS}{TSS-ESS}$$

$$= \frac{N-K}{K-1}.\frac{ESS/TSS}{1-\frac{ESS}{TSS}} = \frac{N-K}{K-1}.\frac{R^2}{1-R^2}$$

కాబట్టి F కి R^2 కి ఒక నిశ్చిత సంబంధం ఉంది. అంతేకాదు. ఈ సంబంధం ధనాత్మకమైంది. R^2 విలువ పెరిగేకొద్దీ (తగ్గేకొద్దీ) F విలువ కూడా పెరుగుతుంది (తగ్గుతుంది). కాబట్టి ప్రతిగమనపు మొత్తం ప్రాధాన్యతను పరీక్షించడానికి వాడుతున్న F పరీక్ష R^2 ప్రాధాన్యతను కూడా పరీక్షిస్తుంది. అనగా $H_0 : \beta_2 = \beta_3 = ... = \beta_k = 0$ అనే శూన్య పరికల్పన $R^2 = 0$ అనే పరికల్పనకు సమానమైనది. మూడు చలరాశుల సందర్భంలో F ను క్రింది విధంగా రాస్తాము.

$$F = \frac{R^2/2}{(1-R^2)/(N-3)}$$

F పరీక్షను R^2 ను వాడి జరిపితే మదింపు సులభంగా ఉంటుంది. ఎందుకంటే R^2 విలువ తెలిస్తే F విలువను సులభంగా కనుగొనవచ్చు.

ఉదాహరణకు $R^2_{new} = 0.9988\ R^2_{old} = 0.9978.$

$N = 15x_3$ ని చేర్చడం వల్ల ESS తగినంత పెరిగిందా?

$$F = \frac{(0.9988 - 0.9978)/1}{(1-0.9988)/12} = 10$$

(1,2) స్వేచ్ఛా డిగ్రీలకు F పట్టిక విలువ **9.33** కాబట్టి X_3 ని చేర్చడం వల్ల ESS తగినంతగా పెరుగుతోంది. కాబట్టి X_3 ని నమూనాలోకి తీసుకోవాలి.

3.6 సూక్ష్మ, పాక్షిక సహసంబంధ గుణకాలకు బహుళ నిర్ధారక గుణకానికి గల సంబంధం:

$$R^2_{1.23} = \frac{r^2_{12} + r^2_{13} - 2r_{12}r_{13}r_{23}}{1 - r^2_{23}}$$

$$= r^2_{12} + \left(1 - r^2_{12}\right)r^2_{13.2} = r^2_{13} + \left(1 - r^2_{13}\right)r^2_{12.3}$$

పై సంబంధాలను బట్టి ప్రతిగమన నమూనాలో స్వతంత్ర చలరాశుల్ని చేర్చేకొద్దీ R^2 విలువ పెరుగుతుందే కాని తగ్గదని గమనించవచ్చు. X_2, X_3 లు సమిష్టిగా వివరిస్తున్న Y లోని విస్తృతిని రెండు భాగాలుగా చేయవచ్చు. ఇవి : X_2 మాత్రమే వివరిస్తున్న భాగం (అనగా r^2_{12}, X_2 వివరించని భాగం మరియు X_2 ని స్థిరంగా ఉంచినప్పుడు X_3 వివరించిన భాగముల లబ్దము [అనగా $(1 - r^2_{12})r^2_{13.2}$] $r^2_{13.2}$ కనిష్ఠ విలువ శూన్యం కనుక $R^2_{1.23}$ విలువ r^2_{12} విలువ కంటె ఎక్కువగానే ఉంటుంది.

పై ఫలితాన్ని ఈ క్రిందివిధంగా కూడా రాయగలము.

$$-R^2_{1.23} = -r^2_{13} - (1 - r^2_{13})r^2_{12.3}$$

$$1 - R^2_{1.23} = 1 - r^2_{13} - (1 - r^2_{13})r^2_{12.3}$$

$$= (1 - r^2_{13})(1 - r^2_{12.3})$$

3.7 పాక్షిక ప్రతిగమన గుణకానికి మరియు సూక్ష్మసహసంబంధ గుణకాలకు గల సంబంధము:

ప్రతిగమన గుణకాలకు సూక్ష్మసహసంబంధ గుణకాలకు పాక్షికంగా గల సంబంధం

$$\hat{\beta}_{12} = r_{12}\frac{S_1}{S_2}$$

$$\hat{\beta}_{13} = r_{13}\frac{S_1}{S_3}$$

$$\hat{\beta}_{23} = r_{23}\frac{S_2}{S_3}$$

$$\hat{\beta}_{32} = r_{12}\frac{S_2}{S_1}$$

$$\hat{\beta}_{12.3} = \frac{\hat{\beta}_{12} - \hat{\beta}_{13}\,\hat{\beta}_{32}}{1-\hat{\beta}_{23}\,\hat{\beta}_{32}}$$

$$= \frac{r_{12}\frac{S_1}{S_2} - r_{13}\,r_{32}\frac{S_1S_3}{S_2S_3}}{1-r_{23}\frac{S_2}{S_3}\,r_{32}\frac{S_3}{S_2}}$$

$$= \frac{r_{12} - r_{13}}{1-r_{23}r_{32}}\frac{S_1}{S_2}$$

ఇదేవిధంగా $\hat{\beta}_{13.2} = \dfrac{r_{13} - r_{12}r_{23}}{1-r_{32}r_{23}}\dfrac{S_1}{S_3}$

ఉదా॥ 3. 6 : ఒక గ్రామంలోని కుటుంబాల నుండి 10 కుటుంబాల ప్రతిరూపాన్ని తీసుకుని ఒక వారంలో వారి తలసరి ఆదాయ వినియోగ వ్యయాలపై దత్తాంశాలు సేకరించబడ్డాయి.

వినియోగ వ్యయం (Y)			70	65	90	95
ఆదాయం (X)			80	100	120	140
110	115	120	140	155	150	
160	180	200	220	240	260	

Y_i	X_i	X_iY_i	x_i^2	$x_i = X_i - \overline{X}$	$y_i = Y_i - \overline{Y}$	x_i^2	x_iy_i
70	80	5600	6400	-90	-41	8100	3690
65	100	6500	10000	-70	-46	4900	3220
90	120	10800	14400	-50	-21	2500	1050
95	140	13300	19600	-30	-16	900	480
110	160	17600	25600	-10	-1	100	10
115	180	20700	32400	10	4	100	40
120	200	24000	40000	30	9	900	270
140	220	30800	48400	50	29	2500	1450
155	240	37200	57600	70	44	4900	3080
150	260	39000	67600	90	39	8100	3570
మొత్తం	1700	205500	322000	0	0	33000	16800 =1110
సగటు	170			0	0 = 111		

$$\hat{\beta}_2 = \frac{\sum x_i y_i}{\sum x_i^2} = \frac{16800}{33000} = 0.584$$

$$\hat{\beta}_1 = \overline{Y} - \hat{\beta}_2 \overline{X} = 111 - 0.509 \times 170 = 24.47$$

$\hat{\beta}_1$ కనుగొనడానికి రెండవ సూత్రము ఉపయోగించవచ్చు.

$$\hat{\beta}_2 = \frac{n\sum x_i y_i - \sum x_i y_i}{n\sum x_i^2 - (\sum x_i)^2}$$

$$= \frac{10 \times 205500 - 1700 \times 1110}{10 \times 322000 - 1700 \times 1700}$$

$$= \frac{168000}{33000} = 0.509$$

$$\hat{y}_i = 24.47 + 0.509x_i$$

దీనిని X మీద Y ప్రతిగమనరేఖ అంటాము.

3.8 సూక్ష్మ, పాక్షిక ప్రతిగమన గుణకములు :

Y చలరాశిని X చలరాశిపై ప్రతిగమనం చేయగా పొందిన సమీకరణాన్ని

$Y = \hat{\beta}_{1.2} + \hat{\beta}_{12}X_2$ అని Y ని X_3పై ప్రతిగమనం చేయగా పొందిన సమీకరణాన్ని

$Y = \hat{\beta}_{1.3} + \hat{\beta}_{13}X_3$ అని X_3ని X_2 పై ప్రతిగమనం చేయగా పొందిన సమీకరణాన్ని

$X_3 = \hat{\beta}_{3.2} + \hat{\beta}_{3.2}X_2$ అని X_2ని X_3 పై ప్రతిగమనం చేయగా పొందిన సమీకరణాన్ని

$X_2 = \hat{\beta}_{2.3} + \hat{\beta}_{2.3}X_3$ రాద్దాము. రెండు చలరాశుల ప్రతిగమనంలో ప్రతిగమన గుణకాలకు సూత్రాలను తెలుసుకున్నాము. అవి

$$\hat{\beta}_{12} = \frac{\sum X_{2i}Y_i}{\sum X_{2i}^2};\hat{\beta}_{23} = \frac{\sum X_{2i}X_{3i}}{\sum X_{2i}^2};\hat{\beta}_{13} = \frac{\sum X_{3i}Y_i}{\sum x_{3i}^2}, \quad \hat{\beta}_{32} = \frac{\sum X_{2i}Y_{3i}}{\sum X_i^2}$$

ఇప్పుడు త్రిచలరాశి ప్రతిగమనంలోని ప్రతిగమన గుణకాన్ని పరీక్షిద్దాము.

$$\hat{\beta}_{12.3} = \frac{\left(\sum Y_iX_{2i}\right)\left(\sum X_{3i}^2\right) - \left(\sum Y_iX_{3i}\right)\left(\sum X_{2i}X_3\right)}{\left(\sum X_{2i}^2\right)\left(\sum X_{3i}^2\right) - \left(\sum X_{2i}X_{3i}\right)^2}$$

$$= \frac{\left(\frac{\sum Y_iX_{2i}}{\sum X_{2i}^2}\right)\left(\sum X_{3i}^2 \sum X_{2i}^2\right) - \left(\frac{\sum Y_iX_{3i}}{\sum X_{3i}^2}\right)\left(\sum X_{3i}^2\right)\left(\frac{\sum X_iX_{3i}}{\sum X_{2i}^2}\right)\left(\sum X_{2i}^2\right)}{\left(\sum X_{2i}^2\right)\left(\sum X_{3i}^2\right) - \left(\frac{\sum X_{2i}X_{3i}}{\sum X_{2i}^2}\right)\left(\frac{\sum X_{2i}X_{3i}}{\sum X_{3i}^2}\right)\left(\sum X_{2i}^2\right)\left(\sum X_{3i}^2\right)}$$

$$= \frac{\hat{\beta}_{12} - \hat{\beta}_{13}\hat{\beta}_{32}}{1 - \hat{\beta}_{23}\hat{\beta}_{32}}$$

ఇదేవిధంగా $$\hat{\beta}_{13.2} = \frac{\hat{\beta}_{13} - \hat{\beta}_{12}\hat{\beta}_{23}}{1 - \hat{\beta}_{32}\hat{\beta}_{23}}$$

3.9 సారాంశము :

రెండు చలరాశుల మధ్యగల సంబంధములను గమనించుటలో ప్రతిగమనము ఒకటి. రెండు చలరాశుల మధ్య బీజీయ ప్రమేయాన్ని సంధానముచేసి తెలియని రాశుల విలువలను తెలుసుకొనుటయే ప్రతిగమన పద్ధతి. కనిష్ఠ వర్గాల పద్ధతితో పారామితియులను గణనచేయుట ఇందులో ఒకభాగము. సామాన్య సమీకరణములను రాబట్టి వాటిని సాధించుట ద్వారా ప్రతిగమన రేఖలను రచించి చలరాశి విలువలను ఊహింపవచ్చు. అందుచేత ఊహించి రాబోవు దత్తాంశ నిర్ధారణకు ప్రతిగమన పద్ధతి చక్కగా ఉపయోగపడును. అంతేకాక రెండు అంతకంటే ఎక్కువ ఉన్న చలరాశుల మధ్య గల సంబంధాలను సూక్ష్మ, పాక్షిక ప్రతిగమన పద్ధతులద్వారా గణించవచ్చు. బహుళ ప్రతిగమన పద్ధతితో ఎక్కువ స్వతంత్రచలరాశులచే ఒక ఆధారిత చలరాశి ప్రభావితమైన విధము తెలుసుకొనవచ్చును మొదలగు విషయాలను ఈ పాఠంలో తెలుసుకొన్నాము.

3.10 స్వయం సమీక్షా ప్రశ్నలు:

1. క్రింది దత్తాంశం నుంచి ఉత్పత్తి, ఎగుమతుల మధ్య గల సంబంధాన్ని సరళరేఖల రూపంలో చూపండి. ఉత్పత్తి 150 యూనిట్లయితే ఎగుమతి ఎంత ఉండవచ్చు. సరళరిఖల మధ్య కోణాన్ని గణించండి.

ఉత్పత్తి:	200	275	350	425	500	375	650	725	800	875	950	1025	1100
(యూనిట్లలో)	1175	1250	1325	1400									
ఎగుమతి:	125	150	175	200	225	250	275	300	325	350	375	400	425
(యూనిట్లలో)	450	475	500	525									

2. ఈ క్రింది దత్తాంశానికి కార్ల్‌పియర్సన్ సహసంబంధతా గుణకాన్ని గణించి రెండు ప్రతిగమన రేఖలను కనుక్కోండి. ఎగుమతులు రూ॥ 175 కోట్లు అయినప్పుడు దిగుమతులు ఎంతో అంచనావేయండి. దిగుమతులు రూ॥ 46 కోట్లు అయినప్పుడు ఎగుమతులు ఎంత?

ఎగుమతులు: (కోట్ల రూ॥)	102	131	145	139	142	150	160	167	172	184	200	190	200
దిగుమతులు:	75	68	71	65	60	51	55	60	50	42	40	31	26

3. ఒక గ్రామంలోని కుటుంబాల నుండి 12 కుటుంబాల ప్రతి రూపాన్ని తీసుకొని ఒక వారంలో వారి తలసరి ఆదాయ వినియోగ వ్యయాల పై దత్తాంశాలు సేకరించబడ్డాయి.

వినియోగ వ్యయం(Y):	70	90	80	110	120	155	65	95	115	140	150	100
ఆదాయం (X):	80	120	160	200	240	100	140	180	220	260	170	200

3.11 గుర్తుంచుకోవల్సిన అంశములు:

r_{xy} = 0 అయిత రెండు ప్ర.గ.స. రేఖలు ఒకదానికొకటి లంబంగా ఉంటాయి. వాటి మధ్య కోణం $\theta = 90^0 = \frac{\pi}{2}$ అవుతుంది. $r_{xy} = \pm 1$ అయితే, రెండు ప్ర.గ.స. రేఖలు ఏకీభవిస్తాయి. వాటి మధ్య కోణం = 0^0 లేదా π అవుతుంది.

3.12 చదువవలసిన్పుస్కలాలు:

1. Fundamentals of Mathematical Statistics : S.C. Gupta & V.K. Kappoor, Publishel S.Chand & Co.
2. Basic Statistics by B.L. Agarwal, Third Edition, New Age International (p) Limited.

పాఠం 4 కాలశ్రేణుల విశ్లేషణ

ఉద్దేశ్యం

ఈ పాఠ్యంశం అధ్యయనం చేయడం వలన మీరు : -

* కాలశ్రేణుల విశ్లేషణ గురించి విద్యార్థులకు అవగాహన కల్గించడం
* కాలశ్రేణుల విశ్లేషణ ప్రాముఖ్యతను విశదీకరించడం

చేయగల్గుతారు.

పాఠ్య నిర్మాణ క్రమం

4.1 ఉపోద్ఘాతం
4.2 నిర్వచనాలు
4.3 ఉద్దేశాలు
4.4 ప్రాముఖ్యత

4.1 ఉపోద్ఘాతం:

భవిష్యత్తు గురించి ఇతమిద్ధంగా ఎవరూ, ఏమీ చెప్పలేరు. రేపు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. కానీ, ఆర్థిక, వ్యాపార, వాణిజ్య రంగాలలో భవిష్యత్తు గురించి అంచనా వేయడం తరచు అవసరమవుతుంటుంది. వచ్చే సంవత్సరం ఎన్ని వస్తువులు అమ్ముడుపోతాయో ఒక అంచనా లేకపోతే, వ్యాపారస్తుడు ఇబ్బందుల పాలవుతాడు. వచ్చే సంవత్సరము అమ్మకం ఎంత వుంటుందో, వ్యాపారస్తుడు అంచనా వేసి దానికి తగినట్లుగా ముడి పదార్ధాలు కొనుగోలు చేయడం, వస్తుత్పత్తి చేపట్టడం జరుగుతుంది.

భవిష్యత్తు గురించి అంచనా వేయడానికి గణాంక శాస్త్రం ఉపయోగపడుతుందని మనం గతంలో నేర్చుకున్నాము. గణాంక శాస్త్ర ముఖ్య విధులలో అది ఒకటి. భవిష్యత్తు అంచనాలకు భూతకాల దత్తాంశం ఆధారము. గతాన్ని జాగ్రత్తగా అధ్యయనం చేసి భవిష్యత్తు గురించి ఒక అంచనా రూపొందించుకుంటాము.

గతంలో సంభవించిన కాలానుగతమైన మార్పులను తెలిసుకోవడము ఎంతైనా అవసరం. 1980లో అమ్మకాలు ఎలా వున్నాయి. 1985లో ఎలా వున్నాయి, 2000లో ఎలా వున్నాయి, వాటిని పరిశీలించి, 2005లో అమ్మకాలు ఎలా ఉంటాయో అంచనా వేయగలం. గత అమ్మకాలను ఇలా కాలానుగుణంగా అమరిస్తే వాటినే 'కాలశ్రేణులు' అంటాము.

గణాంక దత్తాంశాన్ని కాలానికి అనురూపంగా ఒక క్రమంలో రాస్తే వచ్చే శ్రేణిని కాలశ్రేణి అంటారు. వీటినే చారిత్రక శ్రేణులు అని కూడా వ్యవహరిస్తారు. ఒక శ్రేణి సాధారణంగా రెండు చలరాశుల మధ్య సంబంధాన్ని సూచిస్తుంది. ఈ రెండు చలరాశులలో ఒకటి తప్పనిసరిగా కాలమై ఉంటుంది. రెండవది ఉత్పత్తి గావచ్చు. అమ్మకాలు గావచ్చు. ధరలు గావచ్చు. ఏదయినా గావచ్చు. కాలం, చలరాశి అనే రెండు చలనాల మధ్య గల సంబంధాన్ని 'కాలశ్రేణులు' వెల్లడిస్తాయి.

4.2 నిర్వచనాలు :

'కెన్నీ అండ్ కీటింగ్'ల ప్రకారం - కాలంపై ఆధారపడిన దత్తాంశ సముదాయాన్నే కాలశ్రేణులు అంటారు.

'చౌ' నిర్వచనం ప్రకారం - ఒక చలరాశి లేదా అనేక చలరాశుల సమూహం అనేక కాల బిందువుల వద్ద తీసుకునే విలువల సమూహమే కాలశ్రేణులు.

'హంబర్గ్' అభిప్రాయం ప్రకారం గణాంక పరిశీలనలను కాలానుక్రమంలో అమర్చడాన్నే కాలశ్రేణులు అంటారు.
'క్రాక్సటన్ మరియు కాడెన్'ల ప్రకారం కాలానుగతంగా అమర్చబడిన దత్తాంశాన్నే కాలశ్రేణులు అంటారు.

'హిర్ష్' ఉద్దేశంలో ఒక చలరాశి కాలానుగుణంగా తీసుకున్న విలువలను కాలశ్రేణి అంటారు.

కాలం గడిచేకొద్దీ ప్రతి చలరాశి విలువలో మార్పులు సంభవిస్తుంటాయి. అనేక కారణాల వల్ల, ఎన్నో రకాల శక్తుల సంయుక్త, పరస్పర ప్రభావం వల్ల ఈ మార్పులు వస్తుంటాయి. వీటిని విశ్లేషణ చేయడం ద్వారానే భవిష్యత్తుకు సంబంధించిన చలరాశి మార్పులను అంచనావేయగలుగుతాము. దీనినే 'కాలశ్రేణుల విశ్లేషణ' అంటారు. ఈ కాలశ్రేణుల విశ్లేషణ వ్యాపారస్తులకే కాక ఆర్థికవేత్తలకు, వ్యవసాయ శాస్త్రజ్ఞులకు, భూగర్భశాస్త్రవేత్తలకు - ఇలా అనేక మందికి ఉపయోగపడుతుంది.

4.3 ఉద్దేశాలు :

కాల శ్రేణుల విశ్లేషణ అనేది దిగువ ఉద్దేశాలతో చేపట్టడం జరుగుతుంది.

1) దత్తాంశంలో నియమత్వం లేదా క్రమత్వాన్ని నిర్ణయించడం.

2) దత్తాంశంలోని మార్పులలో క్రమమైన పెరుగుదల, తగ్గుదలను అధ్యయనం చేసి ప్రవృత్తి (ధోరణి)ని కనుగొనడం.

3) ప్రవృత్తిని నిర్ణయించి, నియమిత కాలికంగా, ఆకస్మికంగా పరిణమించే మార్పులను నియంత్రణ చేయడం.

4) భూతకాలంలో గమనించిన మార్పులను ఆధారంగా చేసుకొని, భవిష్యత్తులో వచ్చే మార్పులను అంచనా వేయడం.

5) భవిష్యత్ కాలంలో మార్పులను అంచనా వేసి, వాటి కనుగుణంగా ప్రణాళికలను రూపొందించడం.

6) శాస్త్రీయ పద్ధతిలో వ్యాపార చక్రాలను పరిశీలించి, ఆర్థిక స్థిరత్వాన్ని నివారించడం,

7) వివిధ కాలాల్లో, వివిధ ప్రదేశాల్లో, వివిధ చలరాశుల్లో సంభవించే మార్పులను అధ్యయనం చేయడం.

4.4 ప్రాముఖ్యత :

కాలశ్రేణుల విశ్లేషణ ద్వారా అందరూ అన్ని రంగాలలో భూతకాల దత్తాంశ ప్రవర్తన ఎలా ఉందో తెలుసుకొని, దాని ఆధారంగా భవిష్యత్తులో దత్తాంశ ప్రవర్తనను అంచనా వేసుకోవచ్చు. ఈ కాలశ్రేణుల విశ్లేషణ ప్రాముఖ్యతను కింది అంశాలు వివరిస్తాయి.

4.4.1. చలరాశి ప్రవర్తన విశ్లేషణ : భూతకాలానికి సంబంధించిన దత్తాంశాన్ని నిశితంగా పరిశీలిస్తే, దత్తాంశం మార్పుకు కారణాలేమిట లోఏ యే శక్తులు దాన్ని ప్రభావితం చేస్తున్నాయో సులభంగా అర్థం చేసుకోవచ్చు. చలరాశి విలువలు ఋతువుల వల్ల ఎంతప్రభావితమయిందీ, వ్యాపారచక్రాలవల్ల ఎంత వరకు ప్రభావితమయిందీ తెలుసుకోవచ్చు. ఈ విధంగా చలరాశుల ప్రవర్తనను మనం అవగాహన చేసుకోవచ్చు.

4.4.2. తులనాత్మక పరిశీలన : కాలశ్రేణులను విశ్లేషణ చేసి, చలరాశిలో మార్పులకు కారణమయిన వివిధ శక్తుల గురించి తెలుసుకోవచ్చు. అంతేకాక, ఈ వివిధ శక్తుల ప్రభావాలను వేరు చేసి, వీటిని తులనాత్మకంగా అధ్యయనం చేయవచ్చు. చలరాశిలో మార్పులకు ఏ శక్తి ప్రభావం ఎంత వరకు, ఏ మేరకు ఉందో పోల్చి చూడవచ్చు.

4.4.3. భవిష్యత్ అంచనా : చలరాశి గత ప్రవర్తనను ప్రాతిపదికగా చే ుకొని, భవిష్యత్తులో దాని ప్రవర్తనను అంచనా వేయవచ్చు. ఈ అంచనా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

4.4.4 నిర్ణయాలు చేయడం : అనేక సందర్భాలలో వివిధ విషయాలపై నిర్ణయాలు చేయడానికి కాలశ్రేణుల విశ్లేషణ ఎంతగానో దోహదపడుతుంది. భవిష్యత్తులో చలరాశిని మార్చే కొన్ని శక్తుల ప్రభావాన్ని పరిమితం చేయడానికి వీలవుతుంది. వ్యాపార విస్తృతి, ధరల నియంత్రణ, ఉత్పత్తి నియంత్రణ వంటి ఎన్నో విధాన నిర్ణయాలు తీసుకోవడంలో కాలశ్రేణుల అవగాహన ఎంతగానో ఉపకరిస్తుంది.

ఈ విధంగా కాలశ్రేణుల విశ్లేషణ, ఆర్థిక, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయక, శాస్త్ర విజ్ఞాన రంగాలలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొంది. భవిష్యత్తు గురించి ఆలోచించడం, కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవడం - అందరూ చేసే పనే ఈ క్రమంలో కాలశ్రేణుల విశ్లేషణ విశేషంగా మనకు ఉపయోగపడుతుంది.

రచయిత

డా॥ పి. సి. సాయిబాబా

పాఠం 5 కాలశ్రేణులలోని భాగాలు - ప్రవృత్తి గణన

(Components of Time Series - Measurement of Trend)

ఉద్దేశ్యం

ఈ పాఠ్యాంశం అధ్యయనం చేయడం వలన మీరు : -

* కాలశ్రేణులలోని వివిధ భాగాల గురించి వివరంగా తెలుసుకొనగలరు
* విశ్లేషించి కాలశ్రేణి ప్రవృత్తిని గణన చేయడము కూడా తెలుస్తుంది

పాఠ్య నిర్మాణ క్రమం

5.1 ఉపోద్ఘాతం
5.2 దీర్ఘకాలిక ప్రవృత్తి
5.3 ఋతు సంబంధ విచరణాలు
5.4 చక్రీయ విచరణాలు
5.5 క్రమరహిత విచరణాలు
5.6 ప్రశ్నలు

5.1 ఉపోద్ఘాతం:

కాలశ్రేణులలోని భాగాలను (Components) అంశాలు అని కూడా అంటారు. కాలశ్రేణులలో సంభవించే మార్పుల కారణాలను కాలశ్రేణులలోని భాగాలు అంటారు. ఈ మార్పులు నాలుగు రకాలుగా విభజించబడినాయి. అవి

(ఎ) దీర్ఘకాలిక ప్రవృత్తి(Secular Trend)

(బి) ఋతు సంబంధ విచరణాలు (Seasonal Variations)

(సి) చక్రీయ విచరణాలు (Cyclical Variations)

(డి) క్రమరహిత విచరణాలు (Irregular Variations)

5.2 దీర్ఘకాలిక ప్రవృత్తి (Secular Trend):

దీర్ఘకాలానికి చెందిన దత్తాంశములోని విలువలు క్రమంగా పెరుగుచున్నాయో లేక తగ్గుచున్నాయో ప్రవృత్తి (trend) తెలుపుతుంది. దత్తాంశములో పెరుగుదల లేదా తగ్గుదల లేదా నిలకడగా ఉండే సాధారణ ప్రవృత్తిని దీర్ఘకాలిక ప్రవృత్తి అంటారు. అంటే కాలశ్రేణులలో మొత్తం మీద సాధారణ పెరుగుదల లేదా తగ్గుదల లేదా స్థిరముగా ఉండడమే దీర్ఘకాలిక ప్రవృత్తి అని అర్థం.

సింప్సన్, కఫ్కాల ప్రకారం " శ్రేణులలో కొంత కాలంపాటు కలిగే సాధారణ పెరుగుదల లేదా క్షీణతా స్థితిని దీర్ఘకాలిక ప్రవృత్తి అంటారు. ఇందులో స్వల్పకాలిక మార్పులు చేరవు. కాని దీర్ఘకాలంలో వచ్చే స్థిరమైన మార్పులు చేరతాయి".

క్రింది రేఖా చిత్రంలో దీర్ఘకాలిక చలనాలను సరళరేఖగా చూపడమైనది. దీనినే ప్రవృత్తి రేఖ అంటారు. ఈ రకమైన ధోరణి సాధారణంగా ఆర్థిక, వ్యాపార శ్రేణులలో కన్పిస్తుంది.



లక్షణాలు :

1. ఇది సాధారణ, మృదువైన దీర్ఘకాలిక చలనత్వం, దీర్ఘకాలంలోని మధ్య మధ్య కాలాలలో పెరుగుదల, తగ్గుదల, స్థిరతాగమనాలు కనిపించినప్పటికీ మొత్తం మీద ఈ మార్పు పైకి పెరగడం లేదా క్రిందికి పడిపోవడం లేదా నిలకడగా ఉండడాన్ని సూచిస్తుంది.

2. దీర్ఘకాలం అనే భావన సాపేక్ష పదం ఇది దత్తాంశ స్వభావంపై ఆధారపడి ఉంటుంది. అయితే కొన్ని విషయాలలో కొద్ది గంటల సమయం కూడా చాలా ఎక్కువగా అనిపిస్తుంది. ఉదా॥ ఉష్ణోగ్రత లెక్కింపు. మరికొన్ని విషయాలకు మూడు, నాలుగు సంవత్సరాల కాలం కూడా దీర్ఘకాలంగా అనిపించదు. యదార్థ పరిస్థితిని తెలుసుకోవడానికి రెండు లేక మూడు సంక్లిష్ట కాల చక్రాలకు సంబంధించిన కాలశ్రేణుల విలువలను పరిశీలించవలె. కాల విస్తృతి పెరుగుతున్న కొలదీ ప్రవృత్తి కూడా ప్రముఖంగా పెరుగుతుంది.

3. సరళరేఖీయ, వక్రరేఖీయ ప్రవృత్తి : రేఖాపటంపై కాలశ్రేణి దత్తాంశం సరళరేఖగా ఏర్పడితే దానిని సరళరేఖా ప్రవృత్తి (Liner Trend) అంటారు. అలాకాకపోతే వక్రరేఖీయ ప్రవృత్తి (Non-Linear Trend) అంటారు. ఆచరణలో సాధారణంగా సరళరేఖా ప్రవృత్తులనే ఉపయోగిస్తారు. ఈ ప్రవృత్తులు ప్రారంభంలో నెమ్మదిగా ఉండి, కొంత కాలంపాటు పెరుగుతూ, ఆ తర్వాత కొంతకాలం స్థిరంగా ఉండి చివరకు తగ్గుతాయి.

4. కాలశ్రేణుల విశ్లేషణలో దీర్ఘకాలిక ప్రవృత్తి విలువలను సామాన్య విలువలుగా తీసుకోబడతాయి. వీటి ఆధారంగా దత్తాంశాన్ని ప్రభావితం చేసే ఇతర అంశాలను అధ్యయనం చేయడం వీలవుతుంది.

5.3 ఋతు సంబంధ విచరణాలు (Seasonal Variations) :

ఒక వ్యాపార సంవత్సరంలో వ్యాపార ప్రక్రియలో కాలానుగుణంగా సంభవించే మార్పులను ఋతు మార్పులు లేదా ఋతు విచరణాలు అంటారు. ఈ మార్పులు ప్రతి సంవత్సరం పునరావృతం అవుతుంటాయి. దత్తాంశాన్ని వార్షిక సంఖ్యలుగా ఇచ్చినప్పుడు, దానిలో ఋతు సంబంధమైన హెచ్చుతగ్గులు ఉండవు. అనగా ఒక సంవత్సర కాలంలో గాని, అంతకంటే తక్కువ కాలంలో క్రమం తప్పకుండా నియతికాలికంగా ప్రతి సంవత్సరం ఇంచు మించుగా ఒకే రీతిలో సంభవించే మార్పులను ఋతు సంబంధ విచరణాలు అంటారు. ధరలు, అనేక వస్తువుల ఉత్పత్తి, వస్తువుల వినియోగం, వడ్డీ రేట్లు మొదలైన అనేక అంశాలు ఋతుసంబంధమైన మార్పులచే ప్రభావితమౌతాయి. ఋతు సంబంధ మార్పులకు కారణాలు : ఇవి ప్రధానంగా రెండు. ఒకటి సహజ కారణాలు, రెండు మానవ సాంప్రదాయాలు.

(ఎ) సహజ కారణాలు : ఋతు సంబంధ విచరణాలకు ముఖ్యకారణం సహజ శక్తులైనటువంటి వివిధ ఋతువులు, వాతావరణ స్థితిగతులు, వాతావరణ మార్పులు అని చెప్పవచ్చును. వర్షపాతం, తేమ, ఉష్ణోగ్రత మొదలైన వాతావరణ మార్పులు ఒక్కొక్క పరిశ్రమపై, వ్యాపారంపై వివిధ రకాల ప్రభావం చూపుతాయి. ఉదా : - వరి, గోధుమ, పప్పు ధాన్యాలు మొదలైన వాటి ఉత్పత్తి ఋతువులపై ఆధారపడి ఉంటుంది. అదే విధంగా ఉన్ని వస్త్రాలకు చలికాలంలో డిమాండ్ ఎక్కువగాను, చల్లని పానీయాలకు వేసవి కాలంలో ఎక్కువ డిమాండ్‌గాను ఉండడం.

(బి) మానవ సాంప్రదాయాలు : కాలశ్రేణులను ప్రభావితం చేసే రెండవ అంశం - సమాజంలోని ప్రజల అలవాట్లు, సాంప్రదాయాలు, ఆచారాలు, అభిరుచులు, కట్టుబాట్లు మొదలైనవి. ఉదా:- పెళ్ళిళ్ళకాలంలో, పండగల సమయంలో వస్త్రాలు, పంచదార మొదలైన వాటి అమ్మకాలు ఎక్కువగా ఉండడం.

కాలశ్రేణుల విశ్లేషణలో ఋతుసంబంధ విచరణాల అధ్యయనం చాలా ముఖ్యమైనది. ప్రవృత్తి నుండి వాటిని వేరుచేసి అధ్యయనం చేయడం వలన భవిష్యత్ కొనుగోళ్లు, అమ్మకాలు, ఉత్పత్తి ప్రకటన కార్యక్రమాలు మొదలైన వ్యాపార నిర్ణయాలు, చేయడానికి వ్యాపార విధానాలు రూపొందించడానికి వీలవుతుంది. ఋతు సంబంధ మార్పుల అవగాహన లేకపోతే ఒక ఋతువులో కలిగిన పెరుగుదలను పొరబాటున వ్యాపార ప్రోత్సాహస్థితి గాను, తగ్గుదలను వ్యాపార క్షీణత స్థితిగాను భావించే అవకాశం వుంది. ఋతు సంబంధ మార్పుల అధ్యయనం వలన వ్యాపార నిర్ణయాలు సక్రమంగా, వాస్తవానికి దగ్గరగా ఉంటాయి.

5.4 చక్రీయ విచరణాలు (Cyclical Variations) :

కాలశ్రేణులలో అధ్యయన కాలం 12 నెలలకు మించి ఉండి, తొమ్మిది లేదా పది సంవత్సరాల వరకు కొనసాగుతూ ఉండి, ఈ మధ్య కాలంలో మార్పులు లేదా విచరణాలు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతూ ఉంటే వాటిని 'చక్రీయ విచరణాలు' అంటారు. ఇందులో నియతికాలికంగా వచ్చే పెరుగుదల లేదా తగ్గుదల ధోరణులు ఆర్థిక దత్తాంశములో అలలుగా కనిపిస్తాయి. అందుచేతనే వీటిని చక్రీయ హెచ్చుతగ్గులు అంటారు. డిమాండ్, సప్లయ్‌ల సమతుల్యతను ప్రభావితం చేసే అనేక సంక్లిష్ట శక్తుల సమ్మేళనం వలన వచ్చే ఈ మార్పులు మూడు నుంచి పది సంవత్సరాలలోపు ఎప్పుడైనా పునరావృతం కావచ్చును. వీటి కాలపరిమితి 12 నెలలకు మించడం వలన వీటిని "వ్యాపార చక్రాలు" అని కూడా అంటారు. చక్రీయ విచరణాలను దీర్ఘకాలమార్పులుగా పరిగణించవచ్చు. వీటిలో 4 దశలుంటాయి. అవి వ్యాపార విజృంభణ లేదా వ్యాపారం అభివృద్ధి చెందడం (Prosperity), క్షీణదశ లేదా అల్పమాంధ్యం (Recession), ఆర్థిక మాంధ్యం (Depression), పురోగతి లేదా పునరుద్దానం (Prosperity or Recovery). వ్యాపార చక్రంలో ఒక దశ తర్వాత మరొక దశ ఏర్పడుతుంది. ఒక్కొక్క దశలో వినియోగదార్ల అభిరుచులు, అలవాట్లు, కొనుగోలు శక్తి, డిమాండ్ ధరలు, మార్కెట్ స్థితిగతులు వేరువేరుగా ఉంటాయి. కాబట్టి వ్యాపార నిర్ణయాలు తీసుకోవడంలో వ్యాపారవేత్త ఈ

చక్రీయ మార్పులను తప్పనిసరిగా అధ్యయనం చేయవలె. దీనివలన వ్యాపార కార్యక్రమం ఒకరీతిగా ఉండేటట్లు అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది. అయితే వ్యాపార చక్రాలలో కాలపరిమితి స్థిరంగా ఉండదు. అందువలన చక్రీయమార్పుల విశ్లేషణ సక్రమంగా జరగకపోవచ్చును.

5.5 క్రమ రహిత విచరణాలు (Irregular Variations) :

వీటిని అవ్యవస్థిత (Erratic), యాదృచ్ఛిక, ఆకస్మిక హెచ్చుతగ్గులు అని కూడా అంటారు. ఇంతకు ముందు చర్చించిన మూడు విచరణాలకు ఇవి భిన్నమైనవి. వ్యాపార ప్రక్రియలో అనుకోని సంఘటనల వలన ఏర్పడే మార్పులను క్రమరహిత విచరణాలు అంటారు. ఇవి ఊహకు అందనివి. ఇవి పునరావృతం కావచ్చును లేదా కాకపోవచ్చును. ఉదా:- యుద్ధాలు, సమ్మెలు, లాకౌట్‌లు, వరదలు, కరువు కాటకాలు, భూకంపాలు, విప్లవాలు, అంటువ్యాధులు మొదలైనవి - వీటిని ముందుగా ఊహించలేము. కాబట్టి వీటిని అంచనా వేయడానికి అవకాశం ఉండదు. ఇవి నిర్ణీత స్వరూపాలను కలిగి ఉండవు. కాని వీటి ప్రభావం స్వల్పకాలమైనా, చాలా తీవ్రంగా ఉండి, కొత్తరకపు చక్రీయ లేదా ఇతర విచరణాలకు దారితీయవచ్చు. అయితే కాలశ్రేణుల విశ్లేషణలో చక్రీయ విచరణాలను క్రమరహిత విచరణాలను విడదీయడం కూడా కష్టమే.

5.6 ప్రశ్నలు

1. కాలశ్రేణులలోని మార్పులను గురించి వివరంగా చర్చించండి.
2. దీర్ఘకాలిక ప్రవృత్తి అనగానేమి ?
3. ఋతు సంబంధ విచరణాల గురించి విశేషణాత్మకంగా వివరించండి.
4. చక్రీయ విచరణాలు అనగానేమి ?
5. క్రమరహిత విచరణాలు గురించి వివరించండి.

రచయిత

శ్రీ టి. నాగేశ్వరరావు

పాఠం 6 ప్రవృత్తి గణన (Measurement of Trend)

ఉద్దేశ్యం

ఈ పాఠ్యాంశం అధ్యయనం చేయడం వలన మీరు : -

* కాలశ్రేణులలో ప్రవృత్తిని కొలిచే వివిధ పద్ధతులను గురించి, వాటి ప్రయోజనాలను గురించి వివరంగా తెలుసుకొనగలరు.

పాఠ్య నిర్మాణ క్రమం

6.1 ప్రవృత్తిని కొలవడానికి కారణాలు

6.2 ప్రవృత్తిని కొలిచే వివిధ పద్ధతులు

6.3 సరస వక్రరేఖా పద్ధతి

6.4 అర్థ మాధ్యమాల పద్ధతి

6.5 భవిత మాధ్యమాల పద్ధతి

6.6 కనిష్ట వర్గాల పద్ధతి

6.7 ప్రశ్నలు

6.8 అభ్యాసాలు

6.1 ప్రవృత్తిని కొలవడానికి కారణాలు :

ప్రవృత్తి (Trend) ని కొలవడానికి రెండు ప్రధాన కారణాలున్నాయి.

(ఎ) ప్రవృత్తిని అధ్యయనం చేయడం

(బి) ప్రవృత్తిని తొలగించి విశ్లేషించడం

(ఎ) **ప్రవృత్తిని అధ్యయనం చేయడం :-** ప్రవృత్తిని కొలవడానికి ప్రధాన కారణం ప్రవృత్తి లక్షణాలను అధ్యయనం చేయడం. అనగా ప్రవృత్తి ఏ దిశలో మార్పు చెందుతుందో పరిశీలించడం.

(బి) **ప్రవృత్తి తొలగింపు మరియు విశ్లేషణ :-** రెండవ కారణం ప్రవృత్తిని తొలగించి కాలశ్రేణులను ప్రభావితం చేసే మిగతా అంశాలను విశ్లేషణ చేయడం.

6.2 ప్రవృత్తిని కొలిచే పద్ధతులు :

కాలశ్రేణులలోని ప్రవృత్తిని(Trend) అధ్యయనం చేయడానికి, కొలవడానికి (Measurement) సాధరణంగా క్రింది పద్ధతులను ఉపయోగిస్తారు.

(ఎ) సరస వక్రరేఖా పద్ధతి (Freehand Curve method)

(బి) అర్ధమాధ్యమాల పద్ధతి (Semi Average method)

(సి) భవిత మాధ్యమాల పద్ధతి (Moving Average method)

(డి) కనిష్ట వర్గాల పద్ధతి (Least Squares method)

6.3 సరస వక్రరేఖా పద్ధతి (Free Hand Curve Method) :

దీర్ఘకాలిక ప్రవృత్తిని అంచనా వేయడానికి ఇది సులభమైన, సరళమైన పద్ధతి. ఈ పద్ధతిలో కాలశ్రేణుల విలువలను కాగితం మీద బిందువులు గా గుర్తించి వక్రరేఖను గీయవలె. దీర్ఘకాలిక ప్రవృత్తికి ప్రాతినిధ్యం వహించే ఒక సరళరేఖను లేదా వక్రరేఖను అన్ని బిందువులు కలిసేటట్లుగా గీయవలె. ఈ ప్రక్రియ చేయడం వలన ఇతర అంశాలు అంటే ఋతు సంబంధ, చక్రీయ, క్రమరహిత హెచ్చుతగ్గులు తొలగించబడతాయి. దీనినే రేఖాపటాత్మక లేదా స్వేచ్ఛా రేఖానిర్మాణ పద్ధతి అని కూడా అంటారు.

ఉదాహరణ : 1 : క్రింది దత్తాంశానికి సరసరేఖా లేదా సరళరేఖ లేదా స్వేచ్ఛా రేఖాపద్ధతిలో ప్రకృతిరేఖ గీయండి.

సం॥	1996	1997	1998	1999	2000	2001	2002	2003	2004
ఉత్పత్తి	82	90	98	86	94	102	94	106	102

(లక్షల టన్నుల్లో)

జవాబు : - సరసరేఖా పద్ధతిలో ప్రవృత్తి



వివరణ : ప్రవృత్తి రేఖను బట్టి ప్రవృత్తి విలువలు పెరిగే ధోరణిలో వున్నాయని చెప్పవచ్చును.

ప్రయోజనాలు :

1. ఇది చాలా సులభమైన కాలాన్ని ఆదా చేసే పద్ధతి. దీనిలో ఎలాంటి గణితీయ గణనలు వుండవు.
2. అన్ని రకాల ప్రవృత్తులను వివరించేందుకు ఈ పద్ధతిని ఉపయోగించవచ్చును. ఉదా॥ సరళరేఖ, వక్రరేఖ
3. దత్తాంశాన్ని గ్రాఫ్ కాగితంపై బిందురూపంగా చూపగానే ప్రవృత్తికి సంబంధించిన గణితీయ నమూనాను స్థూలంగా అర్థం చేసుకొనవచ్చును.

లోపాలు :

1. దత్తాంశాన్ని ఉపయోగించే వ్యక్తి తనకు ఇష్టమైన రీతిలో మలచి తదనుగుణంగా రేఖను ప్రభావితం చేసి తన వ్యక్తిగత పక్షపాతాన్ని చూపడానికి వీలుంటుంది.
2. ప్రవృత్తి కొలవడానికి రేఖ ఉపయోగపడదు.
3. ఈ పద్ధతిలో వ్యక్తిగత పక్షపాత నిర్ణయాలకు వీలున్నందువలన అంచనాలు కట్టడానికి ఉపయోగకారిగా ఉండదు.

6.4 అర్థమధ్యమాల పద్ధతి (Semi Averages Method) :

'మధ్యమం' అనగా సగటు 'అర్థ' అనగా సగం (Half). 'అర్థమధ్యమం' అనగా సగం అంకెల సగటు అని అర్థం. అనగా దత్తాంశంలో మొదటి సగం అంకెలకు అంక మధ్యమం లెక్కించవలె. రెండవ సగం అంకెలకు అంక మధ్యమం లెక్కించవలె. (దత్తాంశంలో బేసి సంఖ్య ఉంటే, అందులోని మధ్యలో ఉన్న విలువను వదిలివేయవలె). ఈ రెండు అంక మధ్యమాల విలువలను గ్రాఫ్ కాగితంపై బిందువులుగా గుర్తించి, ఈ రెండు బిందువులను కలుపుతూ సరళరేఖ గీయవలె. దీనినే "ప్రవృత్తి రేఖ" అంటారు.

ఉదా : దత్తాంశంలో 6 సంవత్సరాల విలువలు ఇవ్వబడితే - అందులో మొదటి మూడు సంవత్సరాల విలువల యొక్క అంకమధ్యమం లెక్కించి 2వ సంవత్సరం విలువకు ఎదురుగా వ్రాయవలె. చివరి మూడు సంవత్సరాల విలువల యొక్క అంకమధ్యమం లెక్కించి 5వ సంవత్సరం విలువకు ఎదురుగా వ్రాయవలె. దత్తాంశంలో 7 సంవత్సరాల విలువలు ఇవ్వబడితే - అందులో నాల్గవ సంవత్సరం విలువను వదిలివేసి, మొదటి మూడు సంవత్సరాలకు అంకమధ్యమం (1, 2, 3 సంవత్సరాలకు) లెక్కించి 2వ సంవత్సరానికి ఎదురుగా వ్రాయవలె. చివరి 3 సంవత్సరాలకు (5, 6, 7 సంవత్సరాలకు) అంకమధ్యమం లెక్కించి 6వ సంవత్సరానికి ఎదురుగా వ్రాయవలె. రెండు అంకమధ్యమాల విలువలను గ్రాఫ్ కాగితంపై బిందువులుగా గుర్తించి, రెండు బిందువులను కలుపుతూ సరళరేఖ గీయవలె. అంచనా వేయవలసిన సంవత్సరం ఆధారంగా ఈ ప్రవృత్తి రేఖను పొడిగించి, భవిష్యత్కాలానికి విలువను అంచనా వేస్తారు.

ప్రయోజనాలు :

1. ఈ పద్ధతి అర్థం చేసుకోవడానికి తేలికగాను, గణించడానికి సులభంగాను ఉంటుంది.
2. ఇది చాలా హేతుబద్ధమైన పద్ధతి. ఇందులో ఎవరికైననూ ఒకే విలువలు లభిస్తాయి.
3. ఈ రేఖను రెండు వైపులా పొడిగించి భవిష్యత్ లేదా భూతకాలాలకు అంచనాలు వేయవచ్చు.

పరిమితులు :

1. ఈ పద్ధతి దత్తాంశములోని అంత్య విలువల మీద ఆధారపడి ఉంటుంది. కావున లెక్కించబడే అర్థమధ్యమాలు కూడా వాటి మీద ఆధారపడతాయి. అందుచేత ప్రవృత్తి రేఖ నిజమైన పెరుగుదల లేదా తగ్గుదలను సూచించదు.

2. కాలాన్ని రెండు సమాన భాగాలుగా వర్గీకరించడం వలన వ్యాపార చక్రాలు పూర్తి అయి ఉంటాయనే నమ్మకం లేదు. ముఖ్యంగా దత్తాంశకాలం మరీ తక్కువగా ఉంటే ఇలా అవుతుంది.

3. దత్తాంశములో సంవత్సరాలు బేసి సంఖ్యలో ఉన్నప్పుడు, సమభాగాలుగా చేయడానికి మధ్య సంవత్సరం వదిలివేయబడుతుంది. దాని వలన ఆ విలువ ప్రభావం ప్రవృత్తి రేఖలో కనుపించదు.

ఉదా : 2 ఒక కంపెనీ అమ్మకాలు ఇలా ఉన్నాయి.

సం॥	1997	1998	1999	2000	2001	2002	2003	2004
అమ్మకాలు (లక్షలలో)	180	200	220	240	250	230	260	280

అర్థమధ్యమాల పద్ధతి ద్వారా ప్రవృత్తి రేఖను గీయండి.

జవాబు :

సం॥	అమ్మకాలు	
1997	180	
1998	200	840 ÷ 4 = 210
1999	220	
2000	240	
2001	250	
2002	230	1020 ÷ 4 = 255
2003	260	
2004	280	



ఉదా - 3 : ఒక వస్తువు ధర 7 సంవత్సరాలలో ఇలా వుంది.

సం॥	1998	1999	2000	2001	2002	2003	2004
ధర(రూ॥)	50	52	48	49	55	53	60

అర్థమాధ్యమాల పద్ధతిలో ప్రవృత్తి రేఖను గీయండి.

జవాబు :

సం॥	ధర	
1998	50	
1999	52	150 ÷ 3 = 50
2000	48	
2001	49	ఈ విలువను వదిలివేయవలె.
2002	55	
2003	53	168 ÷ 3 = 56
2004	60	



6.5 చలిత మాధ్యమాల పద్ధతి (Moving Average Method) :

ఇది ప్రవృత్తులను కొలిచే సులభమైన, సరళమైన పద్ధతి. ఈ పద్ధతిలో దత్తాంశములోని ఋతు సంబంధ మరియు ఇతర స్వల్పకాలిక హెచ్చుతగ్గులు సగటుగా మార్చబడతాయి. దీని వలన ప్రవృత్తి (Trend) మాత్రమే స్పష్టమవుతుంది. ఈ విధంగా సగటు చేయడం వలన దత్తాంశంలోని ఒడి దుడుకులు, హెచ్చుతగ్గులు సరి అవుతాయి. చలిత మాధ్యమాన్ని లెక్కించడానికి ముందుగా చలిత మాధ్యమ కాలాన్ని నిర్ణయించవలె. ఆ కాలం 2 లేదా 3 లేదా 4 లేదా 5 లేదా 6 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కావచ్చును. ఎంపిక చేసిన కాలం కాలచక్రపు వ్యవధితో సరిపోవలె.

ఉదా : - 2 సంవత్సరాల కాలానికి చలిత మాధ్యమం లెక్కించే పద్ధతి ఇలా ఉంటుంది.

$$\frac{A+B}{2};\ \frac{B+C}{2};\ \frac{C+D}{2};\ \frac{D+E}{2};\ \frac{E+F}{2};\ \frac{F+G}{2}$$ = లభించిన విలువలను రెండింటి మధ్యగా చూపవలె.

3 సంవత్సరాల కాలానికి చలిత మాధ్యమం లెక్కించే పద్ధతి ఇలా వుంటుంది.

$$\frac{A+B+C}{3};\ \frac{B+C+D}{3};\ \frac{C+D+E}{3};\ \frac{D+E+F}{3};\ \frac{E+F+G}{3}$$ = లభించిన విలువలను రెండవ అంశానికి ఎదురుగా చూపవలె.

4 సంవత్సరాల కాలానికి చలిత మాధ్యమం లెక్కించే పద్ధతి ఇలా ఉంటుంది.

$$\frac{A+B+C+D}{4};\ \frac{B+C+D+E}{4};\ \frac{C+D+E+F}{4};\ \frac{D+E+F+G}{4}$$ = లభించిన విలువలను రెండవ మరియు మూడవ అంశాలకు మధ్యగా చూపవలె.

5 సంవత్సరాల కాలానికి చలిత మాధ్యమం లెక్కించే పద్ధతి ఇలా ఉంటుంది.

$$\frac{A+B+C+D+E}{5};\ \frac{B+C+D+E+F}{5};\ \frac{C+D+E+F+G}{5};\ \frac{D+E+F+G+H}{5}$$ = లభించిన విలువలను మూడవ అంశానికి ఎదురుగా చూపవలె.

అనగా ప్రతిసారీ మొదటి అంశాన్ని వదలివేసి, తదుపరి అంశాన్ని తీసుకొంటూ చివరి వరకు మాధ్యమాలు (సగటులు) లెక్కించవలె. 'చలిత' అనగా 'కదలుట', 'మాధ్యమం' అనగా 'సగటు' అంటే మాధ్యమం చలిత మౌతుంది కాబట్టి "దీనిని చలిత మాధ్యమం" అంటారు.

ఉదా - 4 : దిగువ దత్తాంశం నుంచి 2 సంవత్సరాల మరియు 3 సంవత్సరాల చలిత మాధ్యమాల కనుగొనండి.

సం॥	1995	1996	1997	1998	1999	2000	2001	2002	2003	2004
లాభాలు (కోట్లలో)	15	18	17	20	23	25	27	33	36	40

జవాబు : 2 సంవత్సరాల చలితమాధ్యమం గణన :

సం॥	లాభం(కోట్లలో)	2 సం॥ల మొత్తం	2 సం॥ల చలిత మాధ్యమం
1995	15		
		33	16.5 (33 ÷ 2)
1996	18		
		35	17.5 (35 ÷ 2)
1997	17		
	37	18.5 (37 ÷ 2)	

1998	20		
		43	21.5 (43 ÷ 2)
1999	23		
		48	24.0 (48 ÷ 2)
2000	25		
		52	26.0 (52 ÷ 2)
2001	27		
		60	30.0 (60 ÷ 2)
2002	33		
		69	34.5 (69 ÷ 2)
2003	36		
		70	38.0 (76 ÷ 2)
2004	40		

3 సంవత్సరాల చలితమాధ్యమం గణన :

సం॥	లాభం(కోట్ల రూ॥)	3 సం॥ల మొత్తం	3 సం॥ల చలిత మాధ్యమం	స్వల్పకాలిక హెచ్చుతగ్గులు
1995	15			
1996	18	50	16.67 (50 ÷ 3)	+1.33 (18 - 16.67)
1997	17	55	18.33 (55 ÷ 3)	-1.33 (17 - 18.33)
1998	20	60	20.00 (60 ÷ 3)	0 (20 - 20)
1999	23	68	22.67 (68 ÷ 3)	+0.33 (23 - 22.67)
2000	25	75	25.00 (75 ÷ 3)	0 (25 - 25)
2001	27	85	28.33 (85 ÷ 3)	-1.33 (27 - 28.33)
2002	33	96	32.00 (96 ÷ 3)	+1.00 (33 - 32)
2003	36	109	36.33 (109 ÷ 3)	- 0.33 (36 - 36.33)
2004	40			

ఉదా - 5 : క్రింది దత్తాంశము నుంచి 4 సం॥ల చలిత మాధ్యమాలు కనుగొని కేంద్రీకృత సగటులను గణన చేయండి.

సం॥	1995	1996	1997	1998	1999	2000	2001	2002	2003	2004
ఉత్పత్తి (మెట్రిక్ టన్నులు)	25	27	30	28	24	26	31	29	33	34

జవాబు : 4 సంవత్సరాల చలిత మాధ్యమం గణన :

సం॥	ఉత్పత్తి(మె॥టన్నుల్లో)	4 సం॥ల మొత్తం	4 సం॥ల చలిత మాధ్యమం (= ÷ 4)	2 కాలాల మొత్తం	కేంద్రీకృత సగటు (÷ 2)
1995	25				
1996	27				
		11	27.5	54.75	27.375
1997	30				
		109	27.25	54.75	27.375
1998	28				
		108	27.0	54.25	27.125
1999	24				
		109	27.25	54.75	27.375
2000	26				
		110	27.5	54.75	27.375
2001	31				
		119	29.75	57.25	28.625
2002	29				
		127	31.75	61.50	30.750
2003	33				
2004	34				

చలిత మధ్యమాల పద్ధతి ప్రయోజనాలు :

1. దీనిని అర్థం చేసుకోవడం, గణన చేయడం, అవగాహన చేసుకోవడం చాలా తేలిక.
2. ఈ పద్ధతి మార్పులకు అనుకూలమైనది (Flexible). దత్తాంశానికి అదనంగా కొన్ని పరిశీలనలు చేరిస్తే, కొన్ని అదనపు విలువలు లభిస్తాయి. అయితే ఈ అదనపు విలువల వలన అసలు విలువలలో మార్పేమీ ఉండదు.
3. ఋతు సంబంధ మార్పులు, చక్రీయ మార్పులు, క్రమరహిత మార్పులు అధ్యయనం చేయడానికి కూడా ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.
4. దత్తాంశంలో ఎక్కువ విలువలు అంటే, యాధృచ్ఛిక మార్పులను కూడా తొలగించడం సాధ్యమవుతుంది.
5. దత్తాంశ స్వభావమును బట్టి చలిత మాధ్యమాల కాలం నిర్ణయించబడుతుంది. కాబట్టి వ్యక్తిగత పక్షపాత వైఖరికి అవకాశం ఉండదు.

పరిమితులు :

1. ఈ పద్ధతి ద్వారా భవిష్యత్ కాలానికి విలువలను అంచనా వేయుటకు కుదరదు.
2. దత్తాంశంలోని అన్ని విలువలకు ప్రవృత్తి లెక్కించుటకు కుదరదు. ఉదా. 3 సం॥ల చలిత మాధ్యమం లెక్కించినపుడు మొదటి మరియు చివరి సంవత్సరాలకు ప్రవృత్తి విలువలుండవు.
3. చలిత మాధ్యమ కాల నిర్ణయం గణాంక శాస్త్రజ్ఞుడి పరిశీలనపై ఆధారపడి వుంటుంది.
4. యాదృచ్ఛిక మార్పులను ఈ పద్ధతి పూర్తిగా తొలగించలేదు.
5. ఒక కాలచక్రగతి మారినపుడు ఈ పద్ధతి ఆశించిన ఫలితాలను సాధించలేదు.
6. దత్తాంశంలో చివరి విలువలు (Extreme Values) చలితమాధ్యమాలను ఎక్కువ ప్రభావితం చేస్తాయి.

6.6 కనిష్ట వర్గాల పద్ధతి (Least Squares Method) :

ప్రవృత్తి విలువలను కొలిచే పద్ధతులలో ఇది అత్యంత ప్రాముఖ్యమైనది. దీనిని "సుష్టతమ సామీప్య రేఖ"(Line of Best Fit) అని కూడా అంటారు. ఇది సులభంగాను, ఆచరణ యోగ్యంగాను ఉండి రేఖా నిర్మాణానికి వీలుగా ఉంటుంది. కనిష్ట వర్గాల పద్ధతిలో బీజీయ (Algebric) సూత్రాలను ఉపయోగించి ప్రవృత్తిని కనుగొనవచ్చును. ఈ పద్ధతి ద్వారా నిర్మించిన ప్రవృత్తి రేఖను 'శ్రేష్టమైన రేఖ' (Line of Best Fit) అంటారు. శ్రేష్టమైన రేఖకు రెండు వైపులా ఉన్న ధనాత్మక (+), ఋణాత్మక (-) విచలనాల మొత్తం 'సున్నా'కు సమానమవుతుంది. అనగా అసలు విలువలకు ప్రవృత్తి విలువలకు గల విచలనాల మొత్తం సున్నాకు సమానమవుతుంది. $\left[\sum(y-y_c)=0\right]$. అంతేకాక అసలు విలువ (y) మరియు ప్రవృత్తి విలువ (y_c)ల మధ్యగల విచలనాల వర్గాల మొత్తం $\sum(y-y_c)^2$ కనిష్టంగా ఉంటుంది. అందుచేతనే దీనిని "కనిష్ట వర్గాల పద్ధతి" అంటారు. కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని క్రింది సమీకరణం ద్వారా కనుగొంటారు.

ఇక్కడ $y_c = a + b\ dx$

y_c సరళరేఖా ప్రవృత్తి

a = y విలువల అంకమధ్యమం $\left(\frac{\sum y}{N}\right)$

b = మార్పురేటు లేదా ప్రవృత్తి రేఖ వాలు $\left(\frac{\sum dxy}{\sum dx^2}\right)$

dx = ఊహించిన సగటు నుంచి విచలనం.

$\sum dx = 0$ అయితే a, b ల విలువల కోసం పై సూత్రాలు ఉపయోగించవలె. అయితే $\sum dx \neq 0$ అయినచో a, b ల విలువలు లెక్కించడానికి క్రింది సమీకరణాలను ఉపయోగిస్తారు.

$$\sum y = Na + b\sum dx \quad \text{-----------} \quad (1)$$

$$\sum dx\,y = a\sum dx + b\sum dx^2 \text{ -----------(2)}$$

కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తి విలువలు గణించడానికి క్రింది పద్ధతిని అనుసరించవలె.

1. దత్తాంశములోని కాలాన్ని (సం॥ లేదా నెలలను) 'x' గాను, వాటి విలువలను 'y'గాను గుర్తించవలె. y విలువలు కూడితే $\sum y$ అవుతుంది.

2. ఊహించిన సగటును సంవత్సరాల నుండి తీసుకొనవలె. ఇచ్చిన సంవత్సరాలలో మధ్యలో ఉన్న సంవత్సరాన్ని ఊహించిన సగటు తీసుకోవలె. అనగా వాటి విచలనాలు కూడితే '0'తో సమానం అయ్యే విధంగా ఊహించిన సగటును తీసుకొనవలె ($\sum dx = 0$).

3. విచలనాలకు వర్గాలు $\left(dx \times dx = dx^2\right)$ లెక్కించవలె. వాటి మొత్తం $\sum dx^2$ అవుతుంది.

4. y విలువలకు విచలనాల విలువలను (dx) హెచ్చించి వాటిని కూడవలె. ($\sum dxy$)

5. a విలువ b విలువ కనుగొని వాటి ఆధారంగా సమీకరణ సాయంతో ప్రవృత్తి విలువలు $\left(y_c\right)$ లెక్కించవలె.

$$a = \frac{\sum y}{N}$$

$$b = \frac{\sum dx\,y}{\sum dx^2}$$

$$y_c = a + b\,dx$$

సుగుణాలు :

1. ఇది గణితీయ సూత్రం ఆధారంగా ప్రవృత్తి విలువలను లెక్కించే పద్ధతి. కాబట్టి చాలా హేయబద్ధమైనది.
2. ప్రవృత్తిని కనుగొనుటకు బీజీయ పద్ధతులను పాటించడం వలన గణాంకవేత్త పక్షపాత బుద్ధికి అవకాశం వుండదు.
3. ఇది చాలా ప్రాచుర్యం పొందిన, ఆదర్శమైన(Ideal), పద్ధతి. ఎందుచేతనంటే, అసలు విలువల నుంచి ప్రవృత్తి విలువలు తీసివేయగా వచ్చిన విచలనాల మొత్తం సున్నా అవుతుంది, విచలనాల వర్గాల మొత్తం కనిష్టంగా ఉంటుంది.
4. భవిష్యత్ గురించి అంచనా వేసేందుకు, ఇది చాలా ఉపయోగకరమైనది.
5. దత్తాంశంలోని అన్ని సంవత్సరాలకు ప్రవృత్తి లెక్కించవచ్చును.

లోపాలు :

1. దీనిని లెక్కించుట, అర్థం చేసుకొనుట చాలా కష్టమైనది.
2. దత్తాంశంలోని విలువల సంఖ్య తక్కువగా ఉన్నప్పుడు ఈ పద్ధతి ఆమోదయోగ్యంగా ఉండదు.
3. ఇచ్చిన దత్తాంశానికి మరికొన్ని అంశాలు చేర్చినట్లయితే ప్రవృత్తి సమీకరణంను తిరిగి లెక్కించవలె.

ఉదా - 6 : దిగుత దత్తాంశము నుంచి కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తిని కనుగొనండి. **2006**వ సం॥కి అమ్మకాలను అంచనా వేయండి.

సం॥	1999	2000	2001	2002	2003
అమ్మకాలు	70	74	80	86	90

(కోట్ల రూ॥లలో)

జవాబు : కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తిని గణన చేయడం.

సం॥	అమ్మకాలు	dx	dx^2	dxy	y_c
1999	70	-2	4	-140	69.6
2000	74	-1	1	-14	74.8
2001	80	0	0	0	80.0
2002	86	+1	1	+86	85.2
2003	90	+2	4	+180	90.4
N = 5	400	0	10	52	

$$a = \frac{\sum y}{N} = \frac{400}{5} = 80$$

$$b = \frac{\sum dx\,y}{\sum dx^2} = \frac{52}{10} = 5.2$$

$$y_c = a + b\,dx$$

1999 = 80 + 5.2(-2)

= 80 - 10.4 = 69.6

2000 = 80 + 5.2 (-1)

= 80 - 5.2 = 74.8

2001 = 80 + 5.2(0) = 80

2002 = 80 + 5.2(1)

= 80 + 5.2 = 85.2

2003 = 80 + 5.2(2)

= 80 + 10.4 = 90.4

2006 వ సంవత్సరానికి అంచనా :

$a = 80$

$b = 5.2$

dx = 2003 సం॥ = + 2

2004 సం॥ = +3

2005 సం॥ = +4

2006 సం॥ = +5

2003 = $a + b\ dx$

= 80 + 5.2(5)

= 80 + 26.0

= 106

సంవత్సరములు సరిసంఖ్యలు ఇచ్చినపుడు

ఉదా - 8 : క్రింది దత్తాంశము నుంచి కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి. **2008**వ సంవత్సరానికి విలువలను అంచనా వేయండి.

సం॥	1998	1999	2000	2001	2002	2003
విలువలు	83	92	71	90	169	191

జవాబు : సరళరేఖా పద్ధతిలో ప్రవృత్తి విలువలు లెక్కించడం.

x	y	dx	dx^2	dxy	y_c
1998	83	-2.5	6.25	-207.5	59.575
1999	92	-1.5	2.25	-138.0	82.145
2000	71	-0.5	0.25	-35.5	104.715
		0	0	0	
2001	90	+0.5	0.25	45.0	127.285
2002	169	+1.5	2.25	253.5	149.855
2003	191	+2.5	6.25	477.5	172.425
$N = 6$	696	0	17.5	395.0	

$$a = \frac{\sum y}{N} = \frac{696}{6} = 116$$

$$b = \frac{\sum dxy}{\sum dx^2} = \frac{395}{17.5} = 22.57$$

$$y_c = a + b\,dx$$

1998 = 116 + 22.57 (- 2.5)

= 116 - 56.425 = 59.575

1999 = 116 + 22.57 (-1.5)

= 116 - 33.855 = 82.145

2000 = 116 + 22.57 (-0.5)

= 116 - 11.285 = 104.715

2001 = 116 + 22.57 (0.5)

= 116 + 11.285 = 127.285

2002 = 116 + 22.57 (1.5)

= 116 + 33.855 = 149.855

2003 = 116 + 22.57 (2.5)

= 116 + 56.425 = 172.425

2008కి అంచనా : a = **116**

b = 22.57

dx = 2003కు 2.5

2004కు 3.5

2005కు 4.5

2006కు 5.5

2007కు 6.5

2008కు 7.5

2008కి అంచనా : = 116 + 22.57 (7.5)

= 116 + 169.275 = 285.275

గమనిక : 0.5 ; 1.5 ; 2.5 అనే బదులుగా వాటిని 2 చేత హెచ్చించి సాధారణ అంకెలుగా అనగా 0.5 బదులుగా 1; 1.5 బదులుగా 3; 2.5 బదులుగా 5 అని మార్చుకొనవచ్చును.

x	y	dx	dx^2	dxy	y_c
1998	83	-5	25	-415	59.57
1999	92	-3	9	-276	82.14
2000	71	-1	1	-71	104.71
		0	0		
2001	90	+1	1	+90	127.285
2002	169	+3	9	+507	149.85
2003	191	+5	25	+955	172.42
N = 6	696	0	70	790	

$$a=\frac{\sum y}{N}=\frac{696}{6}=116$$

$$b=\frac{\sum dxy}{\sum dx^2}=\frac{790}{70}=11.2857$$

$$y_c=a+b\,dx$$

1998 = 116 + 11.2857 (-5)

= 116 - 56.4286 = 59.571

1999 = 116 + 11.2857 (-3)

= 116 - 33.8571 = 82.14

2000 = 116 + 11.2857 (-1)

= 116 - 11.2857 = 104.71

2001 = 116 + 11.2857 (1)

= 116 + 11.2857 = 127.2857

2002 = 116 + 11.2857 (5)

= 116 + 56.4286 = 172.4286

2008కి అంచనా : a = 116

b = 11.2857

dx = 2003కు 5

2004కు 7

2005కు 9

2006కు 11

2007కు 13

2008కు 15

2008కి అంచనా = 116 + 11.2857 (15)

= 116 + 169.2855 = 285.275

ఉదా - 9 : కనిష్ట వర్గాల పద్ధతిలో సరళ రేఖా ప్రవృత్తిని కనుగొనండి.

సం॥	1928	1938	1948	1958	1968	1978	1988	1998
హర్యానా రాష్ట్ర జనాభా (మి॥లలో)	3.9	5.3	7.3	9.6	12.9	17.1	22.2	30.5

హర్యానా రాష్ట్ర జనాభాను 2003కు అంచనా వేయండి.

x	y	dx	dx^2	dxy	y_c
1928	3.9	-7	49	-27.3	0.93
1938	5.3	-5	25	-26.5	4.55
1948	7.3	-3	9	-21.9	8.17
1958	9.6	-1	1	-9.6	11.79
		0			
1968	12.9	+1	1	+12.9	15.41
1978	17.1	+3	9	+51.3	19.03
1988	22.2	+5	25	+111.0	22.65
1998	30.5	+7	49	+213.5	26.27
N = 8	108.8	0	168	303.4	

$$a = \frac{\sum y}{N} = \frac{108.8}{8} = 13.6$$

$$b = \frac{\sum dxy}{\sum dx^2} = \frac{303.4}{168} = 1.81$$

$$y_c = a + b\ dx$$

1928 = 13.6 + 1.81 (-7)

= 13.6 - 12.67 = 0.93

1938 = 13.6 + 1.81 (-5)

= 13.6 - 9.05 = 4.55

1948 = 13.6 + 1.81 (-3)

= 13.6 - 5.43 = 8.17

1958 = 13.6 + 1.81 (-1)

= 13.6 - 1.81 = 11.79

1968 = 13.6 + 1.81 (1)

= 13.6 + 1.81 = 15.41

1978 = 13.6 + 1.81 (3)

= 13.6 + 5.43 = 19.03

1988 = 13.6 + 1.81 (5)

= 13.6 + 9.05 = 22.65

1998 = 13.6 + 1.81 (7)

= 13.6 + 12.67 = 26.27

2003కు అంచనా : a = 13.6

b = 1.81

dx = 1998కు = +7

2008కు = +9

2003కు = +8 (7 మరియు 9ల మధ్యవిలువ)

2003కు అంచనా : 13.6 + 1.81 (8)

13.6 + 14.48 = 28.08

ఉదా - 10 : క్రింది దత్తాంశానికి కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి.

సం॥	1991	1993	1995	1997	1999	2001	2003
ఉత్పత్తి	25	27	32	36	44	55	69

2004వ సంవత్సరానికి ఉత్పత్తిని అంచనా వేయండి.

జవాబు : కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తి గణన : -

x	y	dx	dx^2	dxy	y_c
1991	25	-3	9	-75	19.72

1993	27	-2	4	-54	26.86
1995	32	-1	1	-32	34.00
1997	36	0	0	0	41.14
1999	44	+1	1	44	48.28
2001	55	+2	4	110	55.42
2003	69	+3	9	207	62.56
N = 7	288	0	28	200	

$$a=\frac{\sum y}{N}=\frac{288}{7}=41.14$$

$$b=\frac{\sum dxy}{\sum dx^2}=\frac{200}{28}=71.4$$

$$y_c = a + b\,dx$$

1991 = 41.14 + 7.14 (-3)

= 41.14 - 21.42 = 19.72

1993 = 41.14 + 71.4 (-2)

= 41.14 - 14.28 = 26.86

1995 = 41.14 + 7.14(-1)

= 41.14 - 7.14 = 34.00

1997 = 41.14 + 7.14 (0)

= 41.14 + 0 = 41.14

1999 = 41.14 + 7.14 (1)

= 41.14 + 7.14 = 48.28

2001 = 41.14 + 7.14 (2)

= 41.14 + 14.28 = 55.42

2003 = 41.4 + 7.14 (3)

= 41.14 + 21.42 = 62.56

2004కు అంచనా : a = 4.14

b = 7.14

dx = 2003కు 3

= 2005కు 4

= 2004కు 3.5 (3కు 4కు మధ్య విలువ)

2004కు అంచనా : $a + b\,dx$

$= 41.14 + 7.14\ (3.5)$

$= 41.74 + 24.99 = 66.13$

ఉదా - 11 : కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి.

సం॥	1989	1991	1992	1993	1994	1995	1998
అమ్మకాలు	140	144	160	152	168	176	180

1996వ సంవత్సరానికి అంచనా వేయండి.

జవాబు :

x	y	dx	dx^2	dxy	y_c
1989	140	-4	16	-560	139.45
1991	144	-2	4	-288	149.37
1992	160	-1	1	-160	154.33
1993	152	0	0	0	159.29
1994	168	+1	1	+168	164.25
1995	176	+2	4	+352	169.21
1998	180	+5	25	+900	184.09
13952	1120	1	51	412	

ఇక్కడ ఇవ్వబడిన దత్తాంశంలో 1990 మరియు 1996, 1997 యొక్క విలువలు లేవు. ఊహించిన సగటుగా ఏ సం॥ తీసుకున్నను $\sum dx = 0$ తో సమానం కాదు. అందుచేత ఇచ్చిన సంవత్సరాల యొక్క సగటును ఊహించిన సగటుగా తీసుకొనవలె.

$$\frac{13952}{7} = 1993$$

అనగా 1993ను ఆధారంగా తీసుకొనవలె.

$\sum dx \neq 0$ అయినందున ($\sum dx$ not equal to zero) a, b ల విలువలు క్రింది సమీకరణాల ద్వారా సాధించవలె.

$\sum y = Na + b \sum dx$ ------------ (1)

$\sum dxy = \sum dx.a + b.\sum dx^2$ ------ (2)

$1120 = 7a + b1$ ---------------- (1)

$412 = 1a + b\ 51$ --------------- (2)

లేదా

$7a + b = 1120$ ----------------- (1)

$a + 51b = 412$ ----------------- (2)

లేదా

$7a + \quad b = 1120$ ----------------- (1)

$-7a + 357b = 2884$ ----------------- (2)

$356b = 1764$

$$b = \frac{1764}{356} = 4.96$$

b విలువను (1)వ సమీకరణంలో ప్రతిక్షేపించగా

$7a + 4.96(1) = 1120$

$7a + 4.96 = 1120$

$7a = 1120 - 4.96$

$7a = 1115.04$

$$a = \frac{1115.04}{7}$$

$a = 159.29$

$y_c = a + b\,dx$

1989 = 159.29 + 4.96(-4)

= 159.29 - 19.84 = 139.45

1991 = 159.29 + 4.96(-2)

= 159.29 - 9.92 = 149.37

1992 = 159.29 + 4.96(-1)

= 159.29 - 4.96 = 154.33

1993 = 159.29 + 4.96(0) = 159.29

1994 = 159.29 + 4.96(1)

= 159.29 + 4.96 = 164.25

1995 = 159.29 + 4.96(2)

= 159.29 + 9.92 = 169.21

1998 = 159.29 + 4.96 (5)

= 159.29 + 24.8 = 184.09

1996వ సంవత్సరానికి అంచనా :

a = 159.29

b = 4.96

dx = 1995కు = 2

1996కు = 3

1996 = 159.29 + 4.96(3)

= 159.29 + 14.88 = 174.17

ఉదా - 12 : చక్కెర పరిశ్రమలో ఉత్పత్తి వివరాలు మిలియన్ టన్నులలో ఇలా వుంది.

సం॥	1992	1993	1994	1995	1996	1997	1998
ఉత్పత్తి (మి॥టు॥)	12	10	14	11	13	15	16

పై దత్తాంశము నుంచి ఆధార సం॥ మార్చి కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి. 1999 మరియు 2001 సంవత్సరాలకు ఉత్పత్తి అంచనా వేయండి..

జవాబు : సంవత్సరాలు బేసి సంఖ్య(7)గా ఇవ్వబడినాయి. మధ్య సంవత్సరాన్ని, 1995ను, ఆధారంగా చేసుకొంటే $\sum dx$ సున్నాతో సమానమవుతుంది. అయితే ఆధార సంవత్సరం మార్చమని ఇవ్వబడింది. కాబట్టీ, 1995కు బదులుగా 1991ను ఆధారంగా తీసుకుని a మరియు b విలువలను సమీకరణాల పద్ధతి ద్వారా కనుగొనవలె.

x	y	dx	dx^2	dxy	y_c
1992	12	+1	1	12	10.75
1993	10	+2	4	20	11.50
1994	14	+3	9	42	12.25
1995	11	+4	16	44	13.00
1996	13	+5	25	65	13.75
1997	15	+6	36	90	14.50
1998	16	+7	49	112	15.25
$N = 7$	91	28	140	385	

ఆధార సంవత్సరము : 1991

$\sum y = Na + b\sum dx$ ---------------- (1)

$\sum dxy = a\sum dx + b\sum dx^2$ -----------(2)

$91 = 7a + 28b$ ---------- (1)

$385 = 28a + 140b$ --------- (2)

$7a + 28b = 91$-------- (1) $(\times 4)$

$28a + 140b = 385$-------- (2)

Or

$28a + 112b = 364$ ---------- (1)

$28a + 140b = 385$ ---------- (2)

$28b = 21$

$b = \frac{21}{28}$

$b = 0.75$

b విలువను 1వ సమీకరణంలో ప్రతిక్షేపించగా

$7a + 28(0.75) = 91$

$7a + 21 = 91$

$7a = 91 - 21$

$7a = 70$

$a = \frac{70}{7}$

$a = 10$

$a = 10,\ b = 0.75$

$y_c = a + b\,dx$

1992 = 10 + 0.75(1)

= 10 + 0.75 = 10.75

1993 = 10 + 0.75(2)

= 10 + 1.50 = 11.50

1994 = 10 + 0.75(3)

= 10 + 2.25 = 12.25

1995 = 10 + 0.75(4)

= 10 + 3.00 = 13.00

1996 = 10 + 0.75 (5)

= 10 + 3.75 = 13.75

1997 = 10 + 0.75(6)

= 10 + 4.50(7) = 14.50

1998 = 10 + 0.75(7)

= 10 + 5.25 = 15.25

1999 మరియు 2001కి అంచనా : a = 10

b = 0.75

dx = 1998 = 7

1999 = 8

2000 = 9

2001 = 10

1999 = 10 + 0.75(8)

= 10 + 6.00 = 16.00

2001 = 10 + 0.75 (10)

10 + 7.50 = 17.50

ఉదా - 13 : ఒక దుకాణంలో వార్షిక అమ్మకాలు ఇలా ఉన్నాయి.

సం॥	1998	1999	2000	2001	2002	2003	2004
అమ్మకాలు (వేలల్లో)	120	130	135	125	145	150	140

పై దత్తాంశం నుంచి
1) కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తి విలువను గణన చేయండి.
2) అమ్మకాలు నెలసరి పెరుగుదలను కనుగొనండి.
3) సంకలన మరియు గుణకార పద్ధతులలో ప్రవృత్తి విలువలను తొలగించండి.

జవాబు : (1)

x	y	dx	dx^2	dxy	y_c
1998	120	-3	9	-360	123.21
1999	130	-2	4	-260	127.14
2000	135	-1	1	-135	131.07
2001	125	0	0	0	135.00
2002	145	+1	1	+145	138.93
2003	150	+2	4	+300	142.86
2004	140	+3	9	+420	146.79
N =7	945	0	28	110	

$$a = \frac{\sum y}{N} = \frac{945}{7} = 135$$

$$b = \frac{\sum dxy}{\sum dx^2} = \frac{110}{28} = 3.93$$

$$y_c = a + b\,dx$$

1998 = 135 + 393(-3)

= 135 - 11.79 = 123.21

1999 = 135 + 3.93 (-2)

= 135 - 7.86 = 127.14

2000 = 135 + 3.93 (-1)

= 135 - 3.93 = 131.07

2001 = 135 + 3.93(0)=135.00

2002 = 135 + 3.93(1)

= 135 + 3.93 = 138.93

2003 = 135 + 3.93(2)

= 135 + 7.86 = 142.86

2004 = 135 + 3.93(3)

= 135 + 11.79 = 146.79

(2) వార్షిక పెరుగుదల రూ. 3.93 వేలు (రెండు y_cల మధ్య వ్యత్యాసము)

వార్షిక పెరుగుదల రూపాయలలో 3.93 × 1000 = 3930

1 నెలకు పెరుగుదల = $\frac{3930}{12} = 327.5$

(3) ప్రవృత్తి విలువల తొలగింపు :

సంకలన పద్ధతి (Additive Method) ($y - y_c$)

$\sum(y - y_c) = 0$ సున్నాతో సమానం అవుతుంది.

1998	=	120 - 123.21	=	- 3.21
1999	=	130 - 127.14	=	+ 2.86
2000	=	135 - 131.07	=	+ 3.93
2001	=	125 - 135.00	=	- 10.00
2002	=	145 - 138.93	=	+ 6.07
2003	=	150 - 142.86	=	+ 7.14
2004	=	140 - 146.79	=	- 6.79
		$\sum(y - y_c)$	=	0

గుణకార పద్ధతి (Multiplication Method**) :** $\frac{y}{y_c}$

$$\sum\left(\frac{y}{y_c}\right) = N$$

$$1998 = \frac{120}{123.21} = 0.97$$

$$1999 = \frac{130}{127.14} = 1.02$$

$$2000 = \frac{135}{131.07} = 1.03$$

$$2001 = \frac{125}{135} = 0.93$$

$$2002 = \frac{145}{138.93} = 1.04$$

$$2003 = \frac{150}{142.86} = 1.05$$

$$2004 = \frac{140}{146.79} = 0.95$$

$$\sum\left(\frac{y}{y_c}\right) = 7.00$$

6.7 ప్రశ్నలు :

1. ప్రవృత్తిని కొలిచే పద్ధతులు వివరించండి.
2. సరస వక్రరేఖా పద్ధతి గురించి వివరించండి.
3. అర్ధమాధ్యమాల పద్ధతిని చర్చించండి.
4. చలిత మాధ్యమాల పద్ధతి గురించి వివరించండి.
5. కనిష్ట వర్గాల పద్ధతి గురించి వివరించండి.

6.8 అభ్యాసాలు :

1. క్రింది దత్తాంశం నుంచి సరస వక్రరేఖా పద్ధతి ద్వారా ప్రవృత్తి రేఖను చూపండి.

సం॥	1997	1998	1999	2000	2001	2002	2003	2004
ఉత్పత్తి	116	144	206	214	224	240	260	294

2. అర్ధమాధ్యమాల పద్ధతిలో ప్రవృత్తి రేఖను నిర్మించండి.

సం॥	1995	1996	1997	1998	1999	2000	2001
అమ్మకాలు (లక్షల్లో)	5.0	5.7	6.1	5.8	6.2	6.5	7.2

3. క్రింది దత్తాంశం నుంచి అర్ధమాధ్యమాల పద్ధతిలో ప్రవృత్తి రేఖను నిర్మించండి.

సం॥	1995	1996	1997	1998	1999	2000	2001	2002
ఉత్పత్తి (కోట్లలో)	200	214	224	260	250	294	312	340

4. అర్ధమాధ్యమాల పద్ధతిలో ప్రవృత్తి రేఖను నిర్మించండి.

సం॥	1995	1996	1997	1998	1999	2000	2001	2002
ఉత్పత్తి	275	290	310	425	470	540	600	620

5. పాక్షిక సగటుల పద్ధతిలో క్రింది దత్తాంశానికి ప్రవృత్తి రేఖను నిర్మించండి.

సం॥	1998	1999	2000	2001	2002	2003
అమ్మకాలు (వేలల్లో)	100	150	200	180	200	240

6. క్రింది దత్తాంశం నుంచి 2 సంవత్సరాల మరియు 3 సంవత్సరాల చలిత మాధ్యము లెక్కించండి.

సం॥	1994	1995	1996	1997	1998	1999	2000	2001	2002	2003
అమ్మకాలు (లక్షలలో)	115	119	125	135	160	179	216	233	275	333

7. దిగువ దత్తాంశము నుంచి 3 సం॥ల చలిత మాధ్యమం కనుగొనండి. స్వల్పకాలిక హెచ్చు తగ్గులు కూడా కనుగొనండి.

సం॥	1993	1994	1995	1996	1997	1998	1999	2000	2001	2002	2003	2004
ధర	16	19	21	22	23	25	24	22	26	26	27	26

8. 3 సం॥ల చలిత మాధ్యమం, స్వల్పకాలిక హెచ్చుతగ్గులు కనుగొనండి.

సం॥	1993	1994	1995	1996	1997	1998	1999	2000	2001	2002	2003	2004
అమ్మకాలు	76	80	85	91	113	125	112	121	133	155	140	167

9. 3 సంవత్సరాల మరియు 5 సంవత్సరాల చలిత మాధ్యమం కనుగొనండి.

సం॥	1991	1992	1993	1994	1995	1996	1997	1998	1999	2000	2001	2002
ధరలు	112	115	120	118	121	120	124	126	130	128	131	136

10. 3 మరియు 4 సంవత్సరాల చలిత మాధ్యమాలు కనుగొనండి. 4 సం॥ల చలిత మాధ్యమానికి కేంద్రీకృత సగటును కనుగొనండి.

సం॥	1993	1994	1995	1996	1997	1998	1999	2000	2001	2002	2003	2004
అమ్మకాలు	32	38	42	44	46	60	48	44	53	62	54	62

11. 4 సంవత్సరాల చలిత మాధ్యమాన్ని కేంద్రీకృత సగటును కనుగొనండి.

సం॥	1993	1994	1995	1996	1997	1998	1999	2000	2001	2002	2003	2004
ధర	73	74	72	78	81	84	80	87	90	103	113	117

12. క్రింది దత్తాంశం నుంచి కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తి విలువను కనుగొని, 2006వ సం॥కి లాభం అంచనా వేయండి.

సం॥	1998	1999	2000	2001	2002	2003	2004
లాభాలు (లక్షలలో)	60	72	75	65	80	85	95

13. కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తిని కనుగొనండి. 2008కి అమ్మకాలు అంచనా వేయండి.

సం॥	2000	2001	2002	2003	2004
అమ్మకాలు (కోట్లలో)	12	18	20	23	27

14. కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి. 2005వ సం॥కి లాభం అంచనా వేయండి.

సం॥	1998	1999	2000	2001	2002	2003	2004
లాభాలు	120	144	150	130	160	170	190

15. కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తి విలువను కనుగొని 2008వ సంవత్సరానికి, 1996కు విలువ అంచనా వేయండి.

సం॥	2000	2001	2002	2003	2004
విలువ	38	38	46	40	56

16. క్రింది వివరాల నుంచి కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తి విలువను కనుగొనండి.

సం॥	1998	1999	2000	2001	2002	2003	2004
విలువ	100	120	110	140	80	95	115

2007కు విలువ అంచనా వేయండి.

17. కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొని, 2004కు, 1990కి ధరలు అంచనా వేయండి.

సం॥	1993	1994	1995	1996	1997	1998	1999	2000
ధరలు	38	40	65	72	69	60	87	95

18. క్రింది వివరాల నుంచి కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి.

సం॥	1998	1999	2000	2001	2002	2003
విలువలు	27	30	35	40	44	45

2005వ సంవత్సరపు విలువలు అంచనా వేయండి.

19. కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి.

సం॥	1966	1968	1969	1970	1971	1972	1975
ఉత్పత్తి	77	88	94	85	91	98	90

1974వ సంవత్సరపు విలువ అంచనా వేయండి.

20. కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి. 2003కు ధర అంచనా వేయండి.

సం॥	1990	1992	1995	1996	1997	1999	2000
ధర	25	32	40	37	44	50	57

21. క్రింది దత్తాంశము నుంచి కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి. 1992కు జనాభా అంచనా వేయండి.

సం॥	1980	1981	1984	1985	1987	1988	1989
జనాభా	2.5	2.9	3.2	3.0	4.7	5.4	6.3

22. క్రింది దత్తాంశం నుంచి కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తిని కనుగొనండి. నెలసరి ఉత్పత్తి పెరుగుదలను కనుగొనండి. సంకలన మరియు గుణకార పద్ధతులలో ప్రవృత్తి విలువలు తొలగించండి.

సం॥	1997	1998	1999	2000	2001	2002	2003
ఉత్పత్తి ('000' టన్నులలో)	360	390	405	375	435	450	420

23. క్రింది దత్తాంశం నుంచి సరళరేఖా ప్రవృత్తిని కనిష్ట వర్గాల పద్ధతిలో కనుగొనండి.

సం॥	1992	1993	1994	1995	1996	1997	1998	1999	2000
విలువలు	380	400	650	720	690	620	670	950	1040

సంకలన మరియు గుణకార పద్ధతులలో ప్రవృత్తి విలువలు తొలగించండి.

24. కనిష్ట వర్గాల పద్ధతిలో సరళరేఖా ప్రవృత్తి విలువను కనుగొని $\sum(y-y_c)=0$ అని ఋజువు చేయండి.

సం॥	2000	2001	2002	2003
అమ్మకాలు ('000')	10	13	15	12

25. క్రింది దత్తాంశం నుంచి కనిష్ట వర్గాల పద్ధతిలో సరళ రేఖా ప్రవృత్తిని, విలువను కనుగొనండి. ప్రవృత్తి విలువను పట్టీలో చూపండి. ఆ విలువలను రేఖాచిత్రంలో చూపండి.

చక్కెర కంపెనీ ఉత్పత్తి వివరాలు :

సం॥	1981	1982	1983	1984	1985	1986	1987
ఉత్పత్తి ('000' టన్నులలో)	80	90	92	83	94	99	92

1989కి ఉత్పత్తిని అంచనా వేయండి. ఉత్పత్తి యొక్క నెలసరి పెరుగుదల ఎంత ?

రచయిత

శ్రీ టి. నాగేశ్వరరావు

పాఠం 7

కాలశ్రేణులు

ఋతుసంబంధ విచరణాలు - ఋతు ప్రభావాలను తొలగించడం

(Seasonal Variations - Deseasonalisation)

ఉద్దేశ్యం

ఈ పాఠ్యంశం అధ్యయనం చేయడం వలన మీరు :-

* ఋతు సంబంధ విచరణాలు గురించి, వాటిని కొలిచే వివిధ పద్ధతులను గురించి, వివరంగా తెలుసుకొనగలరు.

పాఠ్య నిర్మాణ క్రమం

7.1 విషయ పరిచయం

7.2 ఋతుసంబంధ సూచీలు

7.3 ఋతు సంబంధ విచరణాలను కొలిచే పద్ధతులు

7.4 సామాన్య సగటు పద్ధతి

7.5 ప్రవృత్తి, నిష్పత్తి పద్ధతి

7.6 చలిత మాధ్యమాల నిష్పత్తి పద్ధతి

7.7 లింక్ సాపేక్షాల పద్ధతి

7.8 ఋతు ప్రభావాలను తొలగించడం

7.9 ఋతు సంబంధ సూచీ వలన ప్రయోజనాలు, నష్టాలు

7.10 ప్రశ్నలు

7.11 అభ్యాసాలు

విషయ పరిచయం :

ఋతు సంబంధ విచరణాలకు సంబంధించిన విషయాలు, పరిజ్ఞానం, గణాంక వేత్తకు ఎంతో అవసరం. కొనుగోళ్ళు, అమ్మకాలు, మెటీరియల్ నియంత్రణ, కార్మికుల హాజరు మొదలైన విషయాలకు సంబంధించిన చాలా వరకు వ్యాపారపు నిర్ణయాలు ఋతుసంబంధ విచరణకు ప్రభావితమౌతాయి. అనగా వీటికి సంబంధించిన విధాన నిర్ణయాలు తీసుకోవడానికి ఋతు సంబంధ పరిజ్ఞానం చాలా అవసరం.

ఋతు సంబంధ విచరణను కొలవడానికి రెండు ప్రధాన కారణాలున్నాయి.

1. కాలశ్రేణులలో ఋతుపవన మార్పుల ప్రభావంను తెలుసుకోవడం.

2. కాలశ్రేణులలో ఋతు పవన మార్పులను తొలగించడం, తద్వారా దీర్ఘకాలమునకు సంబంధించిన అంశాలను, ఋతుపవన రహితమైన పరిణామాలు అంచనా వేయడం.

7.2 ఋతు సంబంధ లేదా ఋతుపవన సూచీలు : ఋతు పవన విచలనాల కొలమానాలను ఋతు సంబంధ సూచీలు అంటారు. వీటిని పరమ విలువల (Absolute Values) రూపంలోగాని, సాపేక్ష విలువల రూపంలోగాని (Relative Values) చెప్పవచ్చు. పరమ విలువల రూపంలో అయితే సంకలన పద్ధతిలో (కూడిక) (Additive Model) అనగా $S=Y(T+C+I)$ అని చెబుతారు. ఇక్కడ

S అనగా ఋతు సంబంధ లేదా ఋతుపవన విచలనాలు అని అర్థం

Y అనగా చలరాశి విలువ అని అర్థం

T అనగా ప్రవృత్తి విలువ అని అర్థం

C అనగా చక్రీయ మార్పులు అని అర్థం

I అనగా క్రమరహిత మార్పులు అని అర్థం

సాపేక్ష విలువల రూపంలో అయితే ఋతుపవన సూచీలను గుణకార పద్ధతిలో (Multiplicative Model) మిగిలిన అంశాల శాతాలుగా చెప్పవచ్చు. అనగా $S=\frac{TSCI}{TCI}\times 100$ లేదా $\frac{Y}{TCI}$.

7.3 ఋతు సంబంధ విచరణాలను కొలిచే పద్ధతులు :

ఋతు సంబంధ విచరణాలను కొలవడానికి అనేక పద్ధతులున్నాయి. అందులో ముఖ్యమైనవి ఇవి :

(ఎ) సామాన్య సగటు పద్ధతి (Simple average method)

(బి) ప్రవృత్తి - నిష్పత్తి పద్ధతి (Method of Ratio to Trend)

(సి) చలిత మాధ్యమాల - నిష్పత్తి పద్ధతి (Method of Ratio to Moving Average)

(డి) లింక్ సాపేక్షాల పద్ధతి (Method of Link Relatives)

7.4 సామాన్య సగటు పద్ధతి (Method of Simple Average) :

ఋతుసంబంధ విచరణాలను కొలిచే పద్ధతులలో ఇది చాలా తేలికైనది. ఈ పద్ధతిలో ఒక ఋతువునకు సంబంధించిన సూచీని ఈ విధంగా లెక్కిస్తారు.

$$\text{ఋతుపవన సూచీ} = \frac{\text{ఒక ఋతువు యొక్క సగటు}}{\text{వార్షిక సగటు}}$$

ఇక్కడ ఒక ఋతువు అనగా - ఒక నిర్దిష్ట కాలానికి అనగా నెల, త్రైమాసికం, వారం, రోజు, ఏదైనా కావచ్చును. - అలాంటి నిర్దిష్ట కాలపు సగటును ఋతువు యొక్క సగటు అంటారు.

వార్షికం అనగా సంవత్సరం. సంవత్సరంలో అన్ని ఋతువుల (అనగా 4 త్రైమాసికాల లేదా 12 నెలల లేదా 52 వారాల లేదా 365 రోజుల) సగటు యొక్క సగటును వార్షిక సగటు అంటారు.

ఉదా : - క్రింది దత్తాంశం నుంచి ఋతు సంబంధమైన సూచీని కనుగొనండి.

ఒక కంపెనీలో ఉత్పత్తి మిలియన్ టన్నులలో ఇలా వుంది.

సం॥	1999	2000	2001	2002	2003
I త్రైమాసికం	72	76	74	76	78
II త్రైమాసికం	68	70	66	74	74
III త్రైమాసికం	80	82	84	84	86
IV త్రైమాసికం	70	74	80	78	82

జవాబు :

సం॥	I క్వార్టర్	II క్వార్టర్	III క్వార్టర్	IV క్వార్టర్
1999	72	68	80	70
2000	76	70	82	74
2001	74	66	84	80
2002	76	74	84	78
2003	78	74	86	82
	376	352	416	384
క్వార్టర్ సగటు	$\frac{376}{5}$	$\frac{352}{5}$	$\frac{416}{5}$	$\frac{384}{5}$
(ఋతువు సగటు)	75.2	70.4	83.2	76.8

$$\text{వార్షిక సగటు} = \frac{75.2+70.4+83.2+76.8}{4}$$

$$=\frac{305.6}{4} = 76.4$$

$$\text{ఋతు సంబంధమైన సూచీ} = \frac{\text{ఋతువు యొక్క సగటు}}{\text{వార్షిక సగటు}} \times 100$$

I క్వార్టర్ (త్రైమాసికం) $= \frac{75.2}{76.4}\times 100 = 98.43\%$

II క్వార్టర్ (త్రైమాసికం) $= \frac{70.4}{76.4}\times 100 = 92.15\%$

III క్వార్టర్ (త్రైమాసికం) $= \frac{83.2}{76.4}\times 100 = 108.9\%$

IV క్వార్టర్ (త్రైమాసికం) $= \frac{76.8}{76.4}\times 100 = 100.52\%$

ఉదా : 2 : ~~ఈ~~ క్రింది వివరాలకు సామాన్య సగటు పద్ధతి ద్వారా ఋతు సంబంధ సూచీ కనుగొనండి.

నెల సం॥	జనవరి	ఫిబ్రవరి	మార్చి	ఏప్రిల్	మే	జూన్	జులై	ఆగస్టు	సెప్టెంబర్	అక్టోబర్	నవంబర్	డిసెంబర్
2001	45	48	54	54	69	69	60	84	87	99	99	114
2002	69	66	84	81	93	84	66	84	96	111	102	132
2003	75	75	105	108	108	90	90	102	114	141	123	159

జవాబు :

నెల సం॥	జనవరి	ఫిబ్రవరి	మార్చి	ఏప్రిల్	మే	జూన్	జులై	ఆగస్టు	సెప్టెంబర్	అక్టోబర్	నవంబర్	డిసెంబర్
2001	45	48	54	54	69	69	60	84	87	99	99	114
2002	69	66	84	81	93	84	66	84	96	111	102	132
2003	75	75	105	108	108	90	90	102	114	141	123	159
మొత్తం	189	189	243	243	270	243	216	270	297	351	324	405
నెలసగటు	$\frac{189}{3}$	$\frac{189}{3}$	$\frac{243}{3}$	$\frac{243}{3}$	$\frac{270}{3}$	$\frac{243}{3}$	$\frac{216}{3}$	$\frac{270}{3}$	$\frac{297}{3}$	$\frac{351}{3}$	$\frac{324}{3}$	$\frac{405}{3}$
	63	63	81	81	90	81	72	90	99	117	108	135

$$\text{వార్షిక సగటు} = \frac{63+63+81+81+90+81+72+90+99+117+108+135}{12}$$

$$= \frac{1080}{12} = 90$$

$$\text{ఋతుసంబంధ సగటు} = \frac{\text{నెలవారీ సగటు}}{\text{వార్షిక సగటు}} \times 100$$

జనవరి = $\frac{63}{90}\times 100 = 70$ ఏప్రిల్ = $\frac{81}{90}\times 100 = 90$ జులై = $\frac{72}{90}\times 100 = 80$

ఫిబ్రవరి = $\frac{63}{90}\times 100 = 70$ మే = $\frac{90}{90}\times 100 = 100$ ఆగస్టు = $\frac{90}{90}\times 100 = 100$

మార్చి = $\frac{81}{90}\times 100 = 90$ జూన్ = $\frac{81}{90}\times 100 = 90$ సెప్టెంబర్ = $\frac{99}{90}\times 100 = 110$

అక్టోబర్ = $\frac{117}{90}\times 100 = 130$ నవంబర్ = $\frac{108}{90}\times 100 = 120$ డిసెంబర్ = $\frac{135}{90}\times 100 = 150$

ఉదా : తపాలా పెట్టెలో 4 వారాలలో పోస్ట్ చేయబడిన ఉత్తరాల సంఖ్య ఆధారంగా ఋతు సంబంధ సూచీని కనుగొనండి.

రోజులు	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
I వారం	86	150	175	160	150	192
II వారం	90	162	164	135	175	175
III వారం	94	148	154	139	167	185
IV వారం	70	140	185	154	168	178

జవాబు :

I వారం	86	150	175	160	150	192
II వారం	90	162	164	135	175	175
III వారం	94	148	154	139	167	185
IV వారం	70	140	185	154	168	178
	------	------	------	------	------	------
	340	600	678	588	660	730
	------	------	------	------	------	------

ఒక్క రోజు సగటు	$\frac{340}{4}$	$\frac{600}{4}$	$\frac{678}{4}$	$\frac{588}{4}$	$\frac{660}{4}$	$\frac{730}{4}$
	85	150	169.5	147	165	182.5

$$\text{వారపు సూచీ} = \frac{85+150+169.5+147+165+182.5}{6}$$

$$= \frac{899.0}{6} = 149.83$$

$$\text{ఋతు సంబంధమైన సూచీ} = \frac{\text{రోజు వారీ సగటు}}{\text{వారపు సగటు}} \times 100$$

$$\text{సోమవారపు సూచీ} = \frac{85}{149.83} \times 100 = 56.73$$

$$\text{మంగళవారపు సూచీ} = \frac{150}{149.83} \times 100 = 100.11$$

$$\text{బుధవారపు సూచీ} = \frac{169.5}{149.83} \times 100 = 113.13$$

$$\text{గురువారపు సూచీ} = \frac{147}{149.83} \times 100 = 98.11$$

$$\text{శుక్రవారపు సూచీ} = \frac{165}{149.83} \times 100 = 110.12$$

$$\text{శనివారపు సూచీ} = \frac{182.5}{149.83} \times 100 = 121.80$$

7.5 ప్రవృత్తి - నిష్పత్తి పద్ధతి (Method of Ratio to Trend) :

ఇది సామాన్య సగటు పద్ధతి కంటే మెరుగైనది. కాలశ్రేణుల విశ్లేషణలో గుణకార నమూనా పద్ధతిని ఆధారంగా చేసుకొని ఋతుపవనాల మార్పులను నిర్ణయిస్తారు. ఈ పద్ధతి ఏ కాలానికి అయిననూ (అనగా నెల, త్రైమాసికం మొదలైనవి) ఋతు సంబంధ మార్పులు ఇచ్చిన విలువలు, ప్రవృత్తి విలువల నిష్పత్తిపై ఆధారపడి ఉంటాయని భావించబడుతుంది. నిష్పత్తులను లెక్కించడం ద్వారా కాలశ్రేణులు దత్తాంశం నుంచి ప్రవృత్తిని తొలగించవచ్చు.

$$\text{కాబట్టి } \frac{T \times S \times C \times I}{T} = S \times C \times I$$

ఋతు సంబంధ సూచీలను లెక్కించే విధానం ఇలా వుంటుంది

1) కనిష్ట వర్గాల పద్ధతిలో ప్రవృత్తి విలువలు లెక్కించవలె.

2) దత్తాంశంలో ఇచ్చిన విలువలను ప్రవృత్తి విలువలతో భాగించి 100చే హెచ్చించవలె. అనగా శాతాలు లెక్కించవలె.

3) లెక్కించిన శాతాలకు సగటును లెక్కించవలె. ఇక్కడ సగటు అనగా అంకమధ్యమం కావచ్చును లేదా మధ్యగతం కావచ్చును. సగటు లెక్కించడం వలన చక్రీయ యాదృచ్ఛిక మార్పుల ప్రభావం పోతుంది.

4) ఈ విధంగా లెక్కించిన సూచీలను 1200 చేత (దత్తాంశం నెలవారీగా ఇస్తే) లేదా 400 చేత (దత్తాంశం క్వార్టర్ వారీగా ఇస్తే) సమానీకృతం చేయవలె. సమానీకృతం చేయడాన్ని 'K' కారకం అంటారు.

$$K = \frac{1200 \text{ లేదా } 400}{\text{సూచీల మొత్తం}}$$

ఉదా : 4 : ఒక కంపెనీలో ఉత్పత్తి ఇలా వుంది. ఋతు సంబంధ మార్పులను ప్రవృత్తి నిష్పత్తి పద్ధతి ద్వారా లెక్కించండి.

సం॥	I క్వార్టర్	II క్వార్టర్	III క్వార్టర్	IV క్వార్టర్	వార్షిక ఉత్పత్తి
1999	120	150	138	132	540
2000	132	186	180	162	660
2001	150	204	192	174	720
2002	192	258	234	216	900
2003	270	306	288	276	1140

జవాబు : కనిష్ట వర్గాల పద్ధతి ద్వారా ప్రవృత్తి విలువలు తెలియజేయుట.

సం॥ x	వార్షిక ఉత్పత్తి y	క్వార్టర్ సగటు ఉత్పత్తి (y)	dx	dx^2	dxy	Y_c
1999	540	135	-2	4	-270	126
2000	660	165	-1	1	-165	162
2001	720	180	0	0	0	198
2002	900	225	+1	1	225	234
2003	1140	285	+2	4	570	270
N=5		$\sum y=990$	0	10	360	

$$a = \frac{\sum y}{N} = \frac{990}{5} = 198$$

$$b = \frac{\sum dxy}{\sum dx^2} = \frac{360}{10} = 36$$

$$Y_c = a + b\,dx$$

1999 = 198 + 36 (-2)

= 198 - 72 = 126

2000 = 198 + 36 (-1)

= 198 - 36 = 162

2001 = 198 + 36 (0) = 198

2001 = 198 + 36(1)

= 198 + 36 = 234

2002 = 198 + 36(2)

= 198 + 72 = 270

ఇందులో వార్షిక పెరుగుదల 36. అనగా క్వార్టర్‌కు పెరుగుదల $9\left(\frac{36}{4}\right)$. దీని ఆధారంగా క్వార్టర్ ప్రవృత్తి విలువల లెక్కింపు ఇలా ఉంటుంది.

1999 యొక్క ప్రవృత్తి విలువ 126. దీనిని రెండవ క్వార్టర్‌కు మూడవ క్వార్టర్‌కు మధ్యగా చూపవలె. అనగా రెండవ క్వార్టర్‌లో సగం 3వ క్వార్టర్‌లో సగంగా తీసుకొనవలె. క్వార్టర్ పెరుగుదల రేటు 9 కాబట్టి 1999లో 2వ క్వార్టర్‌కు మూడవ క్వార్టర్‌కు ప్రవృత్తి విలువలు 121.5 (126 - 4.5); 130.5 (126 + 4.5) అవుతాయి. ఒకటవ క్వార్టర్ ప్రవృత్తి విలువ 112.5 (121.5 - 9), నాల్గవ క్వార్టర్ ప్రవృత్తి విలువ 139.5(130.5 + 9) అవుతుంది. ఈ విధంగా మిగిలిన సంవత్సరాల క్వార్టర్‌లకు ప్రవృత్తి విలువలు లెక్కించవలె.

క్వార్టర్ ప్రవృత్తి విలువలు

సం॥	I క్వార్టర్	II క్వార్టర్	III క్వార్టర్	IV క్వార్టర్	మొత్తం
1999	112.5	121.5	130.5	139.5	504
2000	148.5	157.5	166.5	175.5	648
2001	184.5	193.5	202.5	211.5	792
2002	220.5	229.5	238.5	247.5	936
2003	256.5	265.5	274.5	283.5	1080

ప్రవృత్తి శాతాలు లెక్కించడం = $y = \frac{\text{ఇచ్చిన విలువ}}{\text{ప్రవృత్తి విలువ}} \times 100$

1999 - I $\frac{120}{112.5} \times 100 = 106.67$

II $\frac{150}{121.5} \times 100 = 123.46$

III $\frac{138}{130.5} \times 100 = 105.75$

IV $\frac{132}{139.5} \times 100 = 94.62$

2000 I $\frac{132}{148.5} \times 100 = 106.67$

II $\frac{186}{157.5} \times 100 = 118.10$

III $\frac{180}{166.5} \times 100 = 108.11$

IV $\frac{162}{175.5} \times 100 = 92.31$

2001- I $\frac{150}{184.5} \times 100 = 81.30$

II $\frac{204}{193.5} \times 100 = 105.43$

III $\frac{192}{202.5} \times 100 = 94.81$

IV $\frac{174}{211.5} \times 100 = 82.27$

2002 I $\frac{192}{220.5} \times 100 = 87.07$

II $\frac{258}{229.5} \times 100 = 112.42$

III $\frac{234}{238.5} \times 100 = 98.11$

IV $\frac{216}{247.5} \times 100 = 87.27$

2003 I $\frac{270}{256.5} \times 100 = 105.26$

II $\frac{306}{265.5} \times 100 = 115.25$

III $\frac{288}{274.5} \times 100 = 104.92$

IV $\frac{276}{283.5} \times 100 = 97.35$

ప్రవృత్తి తొలిగించబడిన తరువాత విలువలు

(ప్రవృత్తి విలువ శాతంగా)

సం॥	I క్వార్టర్	II క్వార్టర్	III క్వార్టర్	IV క్వార్టర్
1999	106.67	123.46	105.75	94.62
2000	88.89	118.10	108.11	92.31
2001	81.30	105.43	94.81	82.27
2002	87.07	112.42	98.11	87.27
2003	105.26	115.25	104.92	97.35
మొత్తము	469.19	574.66	511.70	453.82

సగటు	$\frac{469.19}{5}$	$\frac{574.66}{5}$	$\frac{511.70}{5}$	$\frac{453.82}{5}$	
	= 93.84	= 114.93	= 102.34	= 90.76	= మొత్తము 401.87
సర్దుబాటు చేసిన సూచిక	93.40	114.40	102.86	90.34	

$$\left(\frac{400}{401.87}\times 93.84\right) \quad \left(\frac{400}{401.87}\times 114.93\right)\left(\frac{400}{401.87}\times 102.34\right)\left(\frac{400}{401.87}\times 90.76\right)$$

సగటు సూచికల మొత్తం 401.87. ఇది 400 కంటే ఎక్కువ కాబట్టీ ఋతు సగటు సూచీలకు సర్దుబాటు చేయవలె.

$$\text{సర్దుబాటు చేయవలసిన విలువ (K)} = \frac{400}{\text{సూచికల మొత్తం}} \times \text{సగటు సూచీల విలువ}$$

7.6 చలిత మాధ్యమాల నిష్పత్తి పద్ధతి : -

ప్రవృత్తి, నిష్పత్తి పద్ధతిలో ప్రవృత్తి కనిష్ట వర్గాల పద్ధతిలో లెక్కించబడుతుంది. ఇందులో ప్రవృత్తి చలిత మాధ్యమాల పద్ధతిలో లెక్కించబడుతుంది. ఈ పద్ధతి ద్వారా దత్తాంశంలోని ప్రవృత్తి, చక్రీయ అంశాలను ఈ క్రింది రెండు నమూనాల ద్వారా తొలగించవచ్చును.

1. గుణకార నమూనా = $\mathrm{SI} = \frac{\mathrm{TSCI}}{\mathrm{TC}} \times 100$

2. కూడికల నమూనా = $\mathrm{S+I} = (\mathrm{T+S+C+I}) - (\mathrm{T+C})$

1. గుణకార నమూనా క్రింది విధంగా ఉంటుంది :-

(ఎ) 12 నెలల లేదా 4 క్వార్టర్ల చలిత మాధ్యమాలను కనుగొనవలె. ఈ చలిత మాధ్యమాలు ప్రవృత్తి చక్రీయ మార్పుల మొత్తాన్ని తెలియజేస్తాయి.

(బి) ఇచ్చిన విలువకు చలిత మాధ్యమాల విలువకు నిష్పత్తిని కనుగొని, వాటిని శాతాలుగా మార్చవలె. ఈ శాతాలు ఋతుసంబంధ ప్రభావాన్ని నిరూపిస్తాయి.

$$\mathrm{SI} = \frac{\text{ఇచ్చిన విలువ}}{\text{చలిత మాధ్యమాల విలువ}} \times 100$$

(సి) ఈ విధంగా లెక్కించిన శాతాల సగటు లెక్కించి, యాదృచ్ఛిక మార్పుల ప్రభావాన్ని తొలగించవలె. తద్వారా ఋతుసంబంధ మార్పుల ప్రాథమిక సూచికలను నిర్ణయించవచ్చును.

(డి) ఋతు సంబంధ మార్పుల ప్రాథమిక సూచికల మొత్తం, సాధారణంగా, 1200కు సమానంగా ఉండదు. అందువలన సర్దుబాటు 'K' కారకంను ఉపయోగించి తుది ఋతుసంబంధ సూచీలను లెక్కించవలె.

$$K = \frac{1200 \text{ (త్రైమాసిక దత్తాంశంలో 400)}}{\text{ప్రాథమిక ఋతు సంబంధ సూచీల మొత్తం}}$$

ఉదా : 5 క్రింది వివరాలకు చలిత మాధ్యమాల నిష్పత్తి పద్ధతి ద్వారా గుణకార నమూనాలో ఋతుపవన సూచీని లెక్కించండి.

'A' అనే వస్తువు ధర రూపాయలలో

సం॥	I క్వార్టర్	II క్వార్టర్	III క్వార్టర్	IV క్వార్టర్
2001	6	9	6	12
2002	15	21	18	24
2003	18	27	24	30

జవాబు :

చలిత మాధ్యమాలు, ప్రవృత్తి శాతాలు లెక్కించడం.

సం॥	క్వార్టర్	ధర రూ॥	4 క్వార్టర్ల మొత్తం	రెండు 4 క్వార్టర్ల చలిత మొత్తాలు	4 క్వార్టర్ల చలిత మాధ్యమాలు 5వ వరుస ÷ 8	ప్రవృత్తి శాతాలు $\frac{\text{ధర}}{\text{చలిత మాధ్యమం}} \times 100$
1	2	3	4	5	6	7
2001	I	6	-	-	-	-
	II	9	-	-	-	-
	III	6	33	75	9	6 ÷ 9 × 100 = 67
	IV	12	42	96	12	12 ÷ 12 × 100 = 100
2002	I	15	54	120	15	15 ÷ 15 × 100 = 100
	II	21	66	144	18	21 ÷ 18 × 100 = 117
	III	18	78	159	19.5	18 ÷ 19.5 × 100 = 92
	IV	24	81	168	21	24 ÷ 21 × 100 = 114
2003	I	18	87	180	22.5	18 ÷ 22.5 × 100 = 80
	II	27	93	192	24	27 ÷ 24 × 100 = 113
	III	24	99	-	-	-
	IV	30	-	-	-	-

ఋతు సంబంధ సూచీలు లెక్కించడం

క్వార్టర్ ప్రవృత్తి శాతాలు

సం॥	I క్వార్టర్	II క్వార్టర్	III క్వార్టర్	IV క్వార్టర్	మొత్తం
2001	-	-	67	100	167
2002	100	117	92	114	423
2003	80	113	-	-	193
క్వార్టర్ మొత్తం	180	230	159	214	783
క్వార్టర్ ప్రాథమిక సూచీలు	$180 \div 2=90$	$230 \div 2=115$	$159 \div 2=79.5$	$214 \div 2=107$	$783 \div 2 = 391.5$
సవరించబడిన సూచీలు	$\frac{90\times400}{391.5}=91.5$	$\frac{115\times400}{391.5}=117.5$	$\frac{79.5\times400}{391.5}=81.23$	$\frac{107\times400}{391.5}=109.32$	400

(2) కూడికల నమూనా ఈ క్రింది విధంగా వుంటుంది.

(ఎ) 12 నెలల లేక 4 క్వార్టర్ల చలిత మాధ్యమాలను 3 లెక్కించవలె.

(బి) ఇచ్చిన విలువల నుంచి చలిత మాధ్యమం ప్రవృత్తి విలువను తీసివేసి ఋతుపవన ప్రభావాలను లెక్కించవలె. సూత్రం $S+I=(T+S+C+I)-(T+C)$ అనగా ప్రవృత్తి తొలగించబడిన విలువలు కనుగొనవలె.

(సి) ఋతు సంబంధ మార్పుల ప్రాథమిక సూచీలను లెక్కించవలె.

(డి) ఋతు సంబంధ మార్పుల ప్రాథమిక సూచీల మొత్తం 1200 లేదా 400కు సమానంగా ఉన్నట్లయితే సర్దుబాటు 'K' కారకంను ఉపయోగించి తుది ఋతుసంబంధ సూచీ లెక్కించవలె.

